ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 145 గురువారం 14 - 05 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 145 Thursday 14 - 05 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# మే నెలాఖరులోగా ఇళ్ల మంజూరు పత్రాలు

- జూన్ 2న ఆదిలాబాద్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం
- మే 21న జరిగే కేబినెట్ సమావేశంలో విధివిధానాల ఖరారు
- లబ్ధిదారుల నివాస ప్రాంతాలకు 5-8 కిలోమీటర్ల పరిధిలోనే ఇళ్లు
- హైదరాబాద్‌లో సొంత స్థలం ఉన్నవారికి మే చివరికల్లా మంజూరు పత్రాలు



**వార్త సంధ్య, హైదరాబాద్, మే 13 :** రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న ఆదిలాబాద్ జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను మే 21న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల హౌసింగ్, రెవెన్యూ అంశాలపై మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో పొంగులేటి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో సొంత స్థలం ఉండి, అర్హులైన లబ్ధిదారులకు మే నెలాఖరులోగా ఇంటి మంజూరు పత్రాలు అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్‌కు 20-30 - మిగతా 2 లో

## సోషల్ మీడియాలో నిబంధనలు మీరితే కఠిన చర్యలు



2 లో

- డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్
- తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు
- పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్
- 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలి
- రెండువర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచన



2 లో

## నా కుమారుడ్ని నేరస్తుడిగా చూపే ప్రయత్నం చేస్తున్నారు

- బండి సంజయ్ ఆవేదన
- తన కొడుకు తప్పు చేయలేదని చెబుతున్నాడన్న బండి సంజయ్
- చట్టాన్ని, న్యాయాన్ని గౌరవిస్తానని స్పష్టం చేసిన సంజయ్
- రాజకీయ కారణాలతోనే తన కుటుంబాన్ని రోడ్డు మీదకు లాగుతున్నారని ఆరోపణ

# బండి సంజయ్ కుమారుడు పై లుకౌట్ నోటీసులు జారీ చేయాలి

- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత
- కుమారుడి నేరం రుజువైతే బండి సంజయ్ పదవికి రాజీనామా చేయాలన్న కవిత
- మోదీతో బండి సంజయ్ వేదికను పంచుకోవడం తప్పుడు సంకేతాలు పంపిందని వ్యాఖ్య
- తెలంగాణలో రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకే తమ పార్టీ పుట్టిందన్న కవిత


**వార్త సంధ్య, హైదరాబాద్, మే 13 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత విమర్శనాస్త్రాలు సంధించారు. పోక్సో కేసులో ఉన్న బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా పోలీసులు వెంటనే లుకౌట్ నోటీసులు - మిగతా 2 లో





# రైతులకు గుడ్ న్యూస్


## పంటల మద్దతు ధరను పెంచుతూ కేంద్రం నిర్ణయం



- ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
- రైతుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కీలక నిర్ణయాలు
- క్వింటాల్ వరికి రూ. 2,441గా మద్దతు ధర

**వార్త సంధ్య, ఢిల్లీ , మే 13 :** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి భారీ ఊరటనిచ్చింది. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా, ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరను ప్రభుత్వం పెంచింది. పెట్టుబడి ఖర్చుపై 50 శాతం అదనంగా కలిపి కొత్త ధరలను ఖరారు చేశారు. వరి క్వింటాల్‌కు రూ. 2,441 గా నిర్ణయించారు. గ్రేడ్-ఏ వరి క్వింటాల్‌కు రూ. 2,461 గా మద్దతు ధరను ఖరారు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ మద్దతు ధర కోసం కేంద్రం ఏకంగా రూ. 2.6 లక్షల కోట్లను కేటాయించడం విశేషం. వ్యవసాయంతో పాటు రవాణా, ఇంధన రంగాలకు కూడా కేంద్ర కేబినెట్ - మిగతా 2 లో

# ఏపీలో భిన్న వాతావరణం



- కొన్ని జిల్లాల్లో వర్షాలు, మరికొన్నిచోట్ల వడగాల్పులు
- నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం
- బుధవారం పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్ష సూచన
- అల్లూరి, పోలవరం జిల్లాల్లోని కొన్ని మండలాల్లో వడగాల్పులు
- కొన్ని ప్రాంతాల్లో వర్షాలు, మరికొన్ని చోట్ల ఎండ ప్రభావం
- వాతావరణ వివరాలు వెల్లడించిన ఏపీ విపత్తుల నిర్వాహణ సంస్థ

**వార్త సంధ్య, అమరావతి, మే 13 :** ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు - మిగతా 2 లో



2 లో

## ప్రధాని మోదీ పిలుపుతో లగ్జరీ కారును పక్కనపెట్టి సైకిల్ ఎక్కిన జీఎస్టీ ఉన్నతాధికారి

- ఇంధనం పొదుపు చేయాలన్న ప్రధాని మోదీ పిలుపునకు స్పందించిన జీఎస్టీ అధికారి
- లగ్జరీ కారును వదిలి ఆఫీసుకు సైకిల్‌పై వెళుతున్న డిప్యూటీ కమిషనర్ నరేంద్ర యాదవ్
- దేశ హితం కోసం ప్రతి పౌరుడూ తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపు
- ఒక్కరితో మొదలైన మార్పు ప్రజా ఉద్యమంగా మారే సత్తా ఉందని వెల్లడి



2 లో

## ఈ ప్రభుత్వం ఎంతకాలం పనిచేస్తుందో!

- అసెంబ్లీలో ఉదయనిధి స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు
- విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్ ప్రభుత్వం
- ప్రభుత్వం మనుగడపై ఉదయనిధి అనుమానాలు

# ఏపీలో స్థానిక ఎన్నికల కసరత్తు

- సెప్టెంబర్‌లో నోటిఫికేషన్, డిసెంబర్‌లోగా ఎన్నికల పూర్తికి ప్రణాళిక
- ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా
- వార్డుల విభజన, బీసీ రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ వేగవంతం



**వార్త సంధ్య, అమరావతి, మే 13 :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. ప్రస్తుత పాలక వర్గాల పదవీకాలం ముగియనుండటంతో, సెప్టెంబర్‌లో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి, డిసెంబర్ నాటికి మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త ఏడాదికి నూతన పాలకవర్గాలు కొలువుదీరేలా చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర - మిగతా 2 లో

# ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలి

- ఇది కొత్త రియాలిటీ... దీన్ని ప్రోత్సహిద్దాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబు పిలుపు
- పశ్చిమ ఆసియా యుద్ధ నేపథ్యంలో ప్రధాని 8 సూచనలను పాటిద్దామన్న ముఖ్యమంత్రి
- పెట్రోల్ వాడకం, విదేశీ పర్యటనలు తగ్గించుకుని దుబారాకు అడ్డుకట్ట వేయాలని సూచన
- అమరావతిలో బైసర్ ఇనిస్టిట్యూట్, కిమ్స్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- క్వాంటమ్ వ్యాలీతో అమరావతి నుంచి ప్రపంచానికి కంప్యూటర్లు అందిస్తామన్న సీఎం



**వార్త సంధ్య, అమరావతి, మే 13 :** ఇంటి నుంచే ప్రపంచం మొత్తం పనిచేసే పరిస్థితి వస్తోందని, ఈ నూతన వాస్తవికతను అందరూ ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంలోనూ భవిష్యత్తులో ఈ తరహా విధానాన్ని అమలు చేసే అవకాశాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జాతికి ఇచ్చిన 8 పొదుపు సూచనలను రాష్ట్ర ప్రజలందరూ పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు పౌరులు కూడా బాధ్యతగా ఉండి ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలని సూచించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒకటి రెండు రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. అమరావతిలోని - మిగతా 2 లో

# సంపాదకీయం

## నీట్ 2026 రద్దు ప్రభుత్వ వైఫల్యమే...

భారతదేశంలో విద్య ఒకప్పుడు సామాజిక పురోగతికి మార్గం. కానీ నేడు అది కోట్ల రూపాయల వ్యాపారంగా మారిపోయింది. ముఖ్యంగా వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న చీజుజు పరీక్ష దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పెద్ద చర్చకు కారణమవుతోంది. "ఒకే దేశం ఒకే పరీక్ష" అనే నినాదంతో ప్రారంభమైన ఈ విధానం ఇప్పుడు "ఒకే పరీక్ష కోట్ల మంది జీవితాలపై ఒత్తిడి"గా మారింది.ఒకప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వైద్య ప్రవేశ పరీక్షలు ఉండేవి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జూూవీజజు విధానం ద్వారా ఇంటర్మీడియట్ సిలబస్ ఆధారంగా విద్యార్థులకు మెడిసిన్ చదవాలనుకునే వారికి అవకాశాలు లభించేవి. రాష్ట్ర బోర్డు, ప్రాంతీయ భాష, గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థులు కూడా వైద్య విద్యను సాధించగలిగేవారు. అప్పట్లో పోటీ లేకపోయిందా అంటే ఉంది. కానీ కనీసం విద్యార్థి తన రాష్ట్ర విద్యా వ్యవస్థలోనే పోటీ పడే అవకాశం ఉండేది. ఇప్పుడు మాత్రం దేశవ్యాప్తంగా ఒకే పరీక్షలో లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడాల్సి వస్తోంది.2013లో చీజుజు భావన మొదటిసారిగా ప్రవేశపెట్టబడింది. "దేశవ్యాప్తంగా ఒకే ప్రమాణం" అనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తెచ్చింది. కానీ మొదటి నుంచే దీనిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల పిల్లలు, రాష్ట్ర బోర్డు విద్యార్థులు, ప్రాంతీయ భాషల్లో చదివే విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకంటే దేశంలోని విద్యా వ్యవస్థలు ఒకే విధంగా లేవు. జదీూజు విద్యార్థి మరియు గ్రామీణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థి ఒకే స్థాయిలో పోటీ పడాల్సిన పరిస్థితి అసమానతను పెంచుతుందని విద్యావేత్తలు హెచ్చరించారు.2016లో చీజుజు పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చింది. తరువాత చీఫ్‌అశీఖుశ్రీ ఎవర్‌అస్త్ర ూస్త్రవఅవీఎ (చీూూ) ఏర్పడి దేశవ్యాప్త ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. ఇదే కాలంలో కోచింగ్ పరిశ్రమ విపరీతంగా విస్తరించింది. "వైద్య విద్య" అనే కల, క్రమంగా "కోచింగ్ మార్కెట్" చేతుల్లోకి వెళ్లిపోయింది. ఖఖేఖ వంటి నగరాలు పరీక్షల ఫ్యాక్టరీలుగా, విద్యార్థులను మిషిన్లుగా తయారు చేసే వ్యవస్థగా మారాయి. లక్షలాది కుటుంబాలు తమ పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి కోచింగ్ సెంటర్లలో చేర్పిస్తున్నారు.తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు చీజుజు పరీక్ష రాస్తున్నారు. 202526 అంచనాల ప్రకారం ఈ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కలిపి సుమారు 1.6 నుండి 1.8 లక్షల మంది విద్యార్థులు చీజుజు పరీక్షకు హాజరవుతున్నారని కోచింగ్ సంస్థలు మరియు విద్యా వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ప్రభుత్వ మరియు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో వీదీదీూ సీట్లు కలిపి చూస్తే అందరికీ అవకాశం ఉండదు. వేలల్లో మాత్రమే సీట్లు అందుబాటులో ఉంటాయి. అంటే లక్షల మంది విద్యార్థులు సంవత్సరాల శ్రమ, కోచింగ్, ఒత్తిడి తర్వాత కూడా ర్యాంక్ కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది.ఇక్కడ అసలు సమస్య ప్రారంభమవుతోంది. మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లల భవిష్యత్తు కోసం రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ కాలంలో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో కార్పొరేట్ కోచింగ్ సెంటర్లు భారీగా పెరిగాయి. కొన్ని కుటుంబాలు భూములు అమ్ముకుంటున్నాయి. కొన్ని కుటుంబాలు అప్పులు చేస్తున్నాయి. మరికొన్ని కుటుంబాలు నెలకు వచ్చే జీతంలో సగానికి పైగా కోచింగ్ సెంటర్ల ఫీజులు మరియు విద్యార్థుల హాస్టల్ ఫీజులు కోచింగ్ మెటీరియల్స్, స్టడీ మెటీరియల్స్ పేరుతో తల్లిదండ్రులను దోపిడీకి గురి చేస్తున్నాయి.ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి ఉదయం 5 గంటలకు లేచి రాత్రి 11 గంటల వరకు చదవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వారానికి పరీక్షలు. నెలకు గ్రాండ్ టెస్టులు వెంటనే ర్యాంకుల లిస్టులు ఈ రెండింటితో మిగతా విద్యార్థులతో పోల్చడం అంతటితో ఆగకుండా "డాక్టర్ కాకపోతే జీవితమే వృథా" అనే భావన కల్పించి విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ ఒత్తిడి క్రమంగా మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. పరీక్ష తేదీ దగ్గరపడే కొద్దీ యాంగ్జైటీ, విపరీతమైన భయం, నిద్రలేమి తద్వారా డిప్రెషన్కు గురవడం విద్యార్థులలో తరచూ జరుగుతుంది. ఈ కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు 2026 చీజుజు రద్దు నేపథ్యంలో పరిస్థితి మరింత క్లిష్టమైంది. "+బవంం జుఖుజూవతీ శ్రీఖుఎ", ప్రశ్నాపత్రాల సరిపోలిక వంటి కారణాలతో పరీక్ష రద్దు కావడంతో దాదాపు 22.79 లక్షల మంది విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సి వస్తోంది. నీట్ పరీక్షను రద్దు చేసి లక్షల మంది విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురి చేయడమే కాకుండా కేవలం ఫీజు కట్టనవసరం లేదు మళ్లీ పరీక్ష రాస్తే సరిపోతుంది అని ప్రభుత్వం చెప్పడం సరైనదేనా అనే ప్రశ్న మన ముందుంది.రెండు సంవత్సరాలుగా మానసిక ఒత్తిడిలో ఉన్న విద్యార్థులకు ఇది మరో పెద్ద దెబ్బ. "ఇంకో నెల మళ్లీ చదవాలి", "మళ్లీ అదే ఒత్తిడి", "మళ్లీ అదే భయం" అనే పరిస్థితి ఏర్పడింది.తల్లిదండ్రుల పరిస్థితి కూడా అంతే బాధాకరం. ఇప్పటికే నీట్ కోచింగ్ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసిన కుటుంబాలు ఇప్పుడు మళ్లీ హాస్టల్ ఫీజులు తిరిగి కోచింగ్ సెంటర్లకు పంపించడం ట్రాన్స్పోర్ట్ టెస్ట్ మెటీరియల్స్ స్టడీ మెటీరియల్స్ వీటికి తోడు మెంటల్ స్ట్రెస్ వంటి అదనపు భారాన్ని భరించాల్సి వస్తోంది. ఇది కేవలం పరీక్షా సమస్య కాదు. ఇది సామాజిక,ఆర్థిక సంక్షోభం.ఈ పరిస్థితుల్లో పరీక్షా విధానంపై దేశవ్యాప్తంగా పెద్ద చర్చ అవసరం. ముఖ్యంగా ఒక ప్రశ్న ఇప్పుడు గట్టిగా వినిపిస్తోంది.ఇంత పెద్ద దేశంలో ఒకే రోజు, ఒకే ఆఫ్ లైన్ పరీక్ష సరైన పద్ధతేనా?ప్రపంచంలోని అనేక పోటీ పరీక్షలు ఇప్పుడు కంప్యూటర్ బేస్డ్ ఆన్లైన్ విధానంలో నిర్వహించబడుతున్నాయి.వంటి పరీక్షలు మల్టిపుల్ స్టేషన్ లలో జరుగుతున్నాయి. జీజుజు మీఖఅఅ కూడా మల్టిపుల్ అటెండ్ పద్ధతిలో జరుగుతోంది. అయితే చీజుజు మాత్రం ఇప్పటికీ ఒకే రోజు, ఆఫ్ లైన్, పేపర్ బేస్డ్ విధానంలో జరుగుతోంది. దీని వల్ల పేపర్ లీకులు,ట్రాన్స్పోర్ట్ ఇష్యూస్,సెంటర్ నిర్వాహకుల అజాగ్రత్త వంటి ప్రమాదాలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.ఆన్లైన్ కంప్యూటర్ బేస్డ్ విధానంలో రెండు లేదా మూడు విడతలుగా నిర్వహిస్తే అనేక సమస్యలను తగ్గించే అవకాశం ఉంది. ఒకే రోజు ఒత్తిడి తగ్గుతుంది, పేపర్ లీక్ అవకాశాలు తగ్గుతాయి, విద్యార్థులకు మల్టిపుల్ అటెండ్ అవకాశం ఉంటుంది, పరీక్షా కేంద్రాలపై ఒత్తిడి తగ్గుతుంది,మళ్లీ పరీక్ష రద్దు వంటి భారీ సంక్షోభాలు తగ్గే అవకాశం ఉంటుంది.అయితే ఆన్లైన్ విధానంలో కూడా డిజిటల్ డివైడ్ సమస్యలు ఉన్నాయని కొందరు నిపుణులు అంటున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ల పైన సమాన అవగాహన ఉండాలంటే ప్రభుత్వాలు ముందుగా విద్యా వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులను బలోపేతం చేయాలి. అంటే సంస్కరణలు కేవలం పరీక్షా విధానంలో కాకుండా మొత్తం విద్యా వ్యవస్థలో అవసరం అవుతుంది. ఇక్కడ మరో ముఖ్యమైన అంశం విద్యార్థుల మానసిక ఆరోగ్యం విషయంలో చీజ=దీ గణాంకాల ప్రకారం 2013లో 8,423 విద్యార్థుల ఆత్మహత్యలు నమోదైతే 2023 నాటికి ఈ సంఖ్య 13,892కు చేరింది. ఇది కేవలం ఒక సంఖ్య కాదు. వేల కుటుంబాల విషాద గాథ. పోటీ పరీక్షల సంస్కృతి, కోచింగ్ సెంటర్ల విపరీతమైన ఒత్తిడి, కుటుంబ సభ్యులు సైతం విద్యార్థులను విపరీతమైన ఒత్తిడికి గురి చేయడం,సమాజం కూడా ర్యాంకులు రాకపోతే సగటు విద్యార్థి బాధ్యుడిగా చూడడం వంటి విషయాలు ఇవన్నీ కలిసి పిల్లలపై తీవ్రమైన మానసిక ప్రభావం చూపుతున్నాయి.దురదృష్టవశాత్తూ ఒక విద్యార్థి చనిపోయిన తర్వాత కొద్ది రోజుల చర్చ తప్ప వ్యవస్థాత్మక మార్పులు చాలా అరుదుగా కనిపిస్తున్నాయి. బాధ్యులపై కఠిన చర్యలు కనిపించవు. కానీ ప్రతి సంవత్సరం మరో బ్యాచ్ అదే భయంతో పరీక్షా హాళ్లలోకి వెళ్తోంది.విద్య అనేది హక్కు,అది వ్యాపారం కాదు.విద్యార్థుల జీవితాలు మార్కెట్లో అమ్మే వస్తువులు కావు,ఇప్పుడు దేశవ్యాప్తంగా నిజమైన చర్చ అవసరం ఒకే పరీక్షే పరిష్కారమా?రాష్ట్రాలకు మళ్లీ అధికారం ఇవ్వాలా? శీఅశ్రీఅవ ఎబశ్రీఱ ంవంంఱశీఅ చీజుజు అమలు చేయాలా?కోచింగ్ సెంటర్ల పరిశ్రమను నియంత్రించాలా? విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గించేలా సిలబస్ ను తయారు చేయాలా? చీూూ వంటి సంస్థలపై పార్లమెంటరీ పర్యవేక్షణ పెంచాలా? ఇది ముఖ్యంగా ప్రభుత్వాలపైన ఉన్న బాధ్యత.ఒక సమాజం తన విద్యార్థులను ఎలా చూస్తుందో అదే ఆ సమాజ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. పరీక్షల్లో ర్యాంకులు వస్తాయి, పోతాయి.కానీ ఒక విద్యార్థి ప్రాణం తిరిగి రాదు.విద్యార్థుల జీవితాల కంటే పెద్ద పరీక్ష ఏదీ లేదు.



చార్వాక,
ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్,
సైంటిఫిక్ స్టడీ ఫోరం (SSF),
9347284111.

## ఏపీలో స్థానిక ఎన్నికల కసరత్తు



**మొదటిపేజీ తరువాయి -** పునేఠా నిన్న అమరావతిలో కీలక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, బీసీ సంక్షేమ శాఖల ముఖ్య కార్యదర్శులు, కమిషనర్లు ఈ భేటీలో పాల్గొన్నారు. ఎన్నికల ఏర్పాట్లు, వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలోని 123 పురపాలక సంఘాల్లో వార్డులు, డివిజన్ల పునర్విభజన ప్రక్రియ కొనసాగుతోందని, ఇది జూన్ 26 నాటికి పూర్తికానుందని అధికారులు తెలిపారు. మరోవైపు, బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ తన నివేదికను జూన్‌లో ప్రభుత్వానికి అందించే అవకాశం ఉంది. ఈ నివేదిక ఆధారంగా జులైలో రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 13,291 పంచాయతీలకు ఓటర్ల జాబితాలు ప్రచురించినట్లు సమాచారం. ఈ ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేసి, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ భావిస్తోంది.

## ప్రతి ముగ్గురు వైద్యుల్లో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలి



**మొదటిపేజీ తరువాయి -** నిడమర్రులో బుధవారం బొల్లినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (బైసర్) శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.ప్రధాని సూచనల మేరకు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయవచ్చని చంద్రబాబు అన్నారు. "దేశం మొత్తం దుబారాను తగ్గించాలి. పెద్ద పెద్ద కాన్వాయ్ వాహనాల్లో వెళ్లడం ఒక ఫ్యాషన్‌గా మారింది. ప్రజాప్రతినిధులు కాన్వాయ్ వాహనాల సంఖ్య తగ్గించి ఆదర్శంగా నిలవాలి. భద్రతను కూడా కుదించుకోవాలి" అని ఆయన హితవు పలికారు. విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని, బంగారం కొనుగోళ్లపై కూడా ప్రజలు ఆలోచించాలని సూచించారు. మన దేశంలో, రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలున్నాయని, విదేశాలకు బదులు స్వదేశీ పర్యాటకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అరకు, పాపికొండలు, గండికోట వంటి ప్రదేశాలు ఎంతో అందమైనవని, సూర్యలంకను గోవాను మించిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. "నా దేశం – నా బాధ్యత" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులన్నీ ఆటోపైలట్ మోడ్‌లో ఇచ్చే బాధ్యత తమదని, పారిశ్రామికవేత్తలు వేగంగా నిర్మాణాలు పూర్తిచేసి కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. విద్య, వైద్య రంగాల్లో ఆంధ్రప్రదేశ్ తిరుగులేని శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. "ప్రపంచంలోని ప్రతి ముగ్గురు వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిలో ఒకరు అమరావతి నుంచే తయారుకావాలి," అని ఆయన తన లక్ష్యాన్ని స్పష్టం చేశారు. బైసర్, కిమ్స్ సంస్థలు ఈ లక్ష్య సాధనకు దోహదపడతాయన్నారు. 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, 250 మెడికల్ సీట్లు, నైపుణ్యాభివృద్ధి ద్వారా లక్ష మందికి ఉపాధి కల్పించేలా ఈ సంస్థలు విస్తరించనున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది ఇదే రోజున కిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కావాలని ఆకాంక్షించారు.అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ రాబోతోందని, ఇది దేశంలోనే ఒక నూతన అధ్యాయమని చంద్రబాబు అన్నారు. "ఈ ఏడాది డిసెంబర్ నాటికి మన దేశంలోనే మొదటి క్వాంటమ్ కంప్యూటర్‌కు ఏపీ చిరునామాగా మారుతుంది. రెండేళ్లలో అమరావతి నుంచి ప్రపంచానికి క్వాంటమ్ కంప్యూటర్లు సరఫరా చేస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి సంస్థలు ఇప్పటికే పనులు ప్రారంభించాయని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి భారీ ప్రాజెక్టులతో రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, తన జీవితంలో అలాంటి అరాచక పాలనను చూడలేదని విమర్శించారు. తన ప్రభుత్వ లక్ష్యం పిల్లల భవిష్యత్తు, యువతకు ఉద్యోగాలేనని స్పష్టం చేశారు.గత పాలకులు ప్రజలపై రూ.32 వేల కోట్ల విద్యుత్ భారం మోపారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చార్జీలు పెంచలేదని, భవిష్యత్తులో కూడా పెంచబోమని హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తూ ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ.20 వేల కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని, విశాఖను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాయలసీమను హార్టికల్చర్, టెక్నాలజీ హబ్‌గా మారుస్తామని, 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి 24 లక్షల ఉద్యోగాలు సృష్టించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చంద్రబాబు వివరించారు.

## ప్రధాని మోదీ పిలుపుతో లగ్జరీ కారును పక్కనపెట్టి సైకిల్ ఎక్కిన జీఎస్టీ ఉన్నతాధికారి

**మొదటిపేజీ తరువాయి -** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంక్షోభం నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించి దేశానికి సహకరించాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు క్షేత్రస్థాయిలో సానుకూల ప్రభావం చూపుతోంది. ఈ పిలుపుతో స్ఫూర్తి పొందిన జీఎస్టీ శాఖ డిప్యూటీ కమిషనర్ నరేంద్ర యాదవ్, తన విలాసవంతమైన కారును పక్కనపెట్టి ఆఫీసుకు సైకిల్‌పై వెళ్లడం ప్రారంభించారు.ప్రస్తుతం దేశం అంతర్జాతీయంగా పలు సవాళ్లను ఎదుర్కొంటోందని, ఇలాంటి సమయంలో ప్రతి పౌరుడూ దేశ హితం కోసం తన వంతుగా చిన్న ప్రయత్నం చేయడం బాధ్యత అని నరేంద్ర యాదవ్ పేర్కొన్నారు. "సైకిల్ కేవలం పర్యావరణ హితమైన ప్రయాణ సాధనం మాత్రమే కాదు, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి కూడా ఎంతో ఉత్తమమైనది. ఇంధనాన్ని పొదుపు చేయాలన్న ప్రధాని పిలుపును దృష్టిలో ఉంచుకుని, నాకు సైకిల్ ఉత్తమమైన మార్గంగా అనిపించింది" అని ఆయన వివరించారు.ఢిల్లీ ట్రాఫిక్‌లో కారులో వెళ్లినా, సైకిల్‌పై వెళ్లినా ప్రయాణ సమయం దాదాపు ఒకే విధంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తాను సైకిల్ వాడటం చూసి తన కార్యాలయంలోని ఇతర సిబ్బంది కూడా స్ఫూర్తి పొందుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. దగ్గరలోని మార్కెట్‌కు వెళ్లాలన్నా లేదా ఇల్లు, ఆఫీస్ దగ్గరగా ఉన్నా సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. "ఒక్కరు పాటిస్తే ఏం ప్రయోజనం అని ఆలోచించకూడదు. దేశవ్యాప్తంగా ప్రజలు క్రమంగా ఈ ప్రచారంలో భాగస్వాములైతే, ఇది ఒక పెద్ద ప్రజా ఉద్యమంగా మారే అవకాశం ఉంది" అని ఆయన అన్నారు.'ఫిట్ ఇండియా' ఉద్యమంతో బ్రాండ్ అంబాసిడర్‌గా కూడా అనుబంధం ఉన్న నరేంద్ర యాదవ్, యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. సైకిల్ తొక్కడం ద్వారా మధుమేహం, రక్తపోటు వంటి సాంక్రమికేతర వ్యాధులను నియంత్రణలో ఉంచుకోవచ్చని తెలిపారు. ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నప్పటికీ, అంతర్జాతీయ ఇంధన సంక్షోభాన్ని విస్మరించలేమని, మన వంతుగా పొదుపు చేసే ప్రయత్నాలను కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు.

## ఈ ప్రభుత్వం ఎంతకాలం పనిచేస్తుందో!

**మొదటిపేజీ తరువాయి -** తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా ఎన్నికైన టీవీకే అధినేత విజయ్ అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో స్పష్టమైన మెజారిటీతో విజయ్ ప్రభుత్వం నెగ్గింది. విశ్వాస పరీక్షకు ఓటింగ్ సందర్భంగా డీఎంకే సభ నుంచి వాకౌట్ చేసింది.విశ్వాస పరీక్ష సందర్భంగా ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ సభలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త ప్రభుత్వాన్ని ఉద్దేశించి, ఈ ప్రభుత్వం ఎంతకాలం మనుగడ సాగిస్తుందోనని రాష్ట్ర ప్రజలు ప్రశ్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎంతకాలం మనుగడ సాగిస్తుందో తెలియని ప్రభుత్వానికి ఓటు వేసినందుకు ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని అన్నారు.తమిళనాడులో లౌకికవాద ప్రభుత్వమే ఉండాలని ఆకాంక్షించారు. ఎన్నికల్లో రాష్ట్రంలోని దాదాపు 65 శాతం మంది ఓటర్లు ముఖ్యమంత్రి విజయ్, టీవీకేను తిరస్కరించారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిత్రపక్షాలతో కలిసి అధికారంలోకి వచ్చారని, కనీసం ఇప్పుడైనా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే రీతిలో పనిచేయాలని సూచించారు. ఎందుకంటే మీకు ఓటు వేసిన ప్రజలే ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నారని అన్నారు.ఈ ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందోనని ప్రజల్లో అనుమానాలు నెలకొన్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కొత్త ప్రభుత్వానికి సూచించారు. విశ్వాస ఓటింగ్‌లో తమ పార్టీ పాల్గొనడం లేదని, డీఎంకే ఎమ్మెల్యేలం వాకౌట్ చేస్తున్నామని ఉదయనిధి స్టాలిన్ తెలిపారు.డీఎంకేతో పాటు మిత్రపక్షమైన ఎంఎంకే కూడా విశ్వాస పరీక్షను వ్యతిరేకించింది. మంత్రివర్గంలో ముస్లింలకు ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఆ పార్టీ నాయకుడు జవహిరుల్లా ప్రస్తావించారు. డీఎంకే మరో మిత్రపక్షం ఎండీకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు ప్రకటించాయి. ఏఎంఎంకే పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యే ఎస్. కామరాజ్ కూడా ప్రభుత్వానికి మద్దతు పలికారు. దీంతో ఆయనను ఏఎంఎంకే పార్టీ నుంచి బహిష్కరించారు.

## సోషల్ మీడియాలో నిబంధనలు మీరితే కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి -**
తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండువర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు.శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని మార్గనిర్దేశం చేశారు.పోలీస్, మున్సిపల్, పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. సీజ్ చేసిన పశువులను సంరక్షించేందుకు తగిన విస్తీర్ణంలో క్యాటిల్ పాండ్‌లను ఏర్పాటు చేయాలని, అక్కడ పశువులకు అవసరమైన సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.

## బండి సంజయ్ కుమారుడుపై లుకౌట్ నోటీసులు జారీ చేయాలి

**మొదటిపేజీ తరువాయి -** జారీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. ఒకవేళ నేరం రుజువైతే బండి సంజయ్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తండ్రిగా బండి సంజయ్ ప్రధాని మోదీతో కలిసి వేదికను పంచుకోవడం ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపిందని ఆమె అభిప్రాయ పడ్డారు. బాధితురాలి జీవితాన్ని దెబ్బతీసేలా వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని, ఆ అకౌంట్లను బ్లాక్ చేయాలని కోరారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని కవిత అన్నారు. ఇప్పటివరకు ఆయన ఈ ప్రాజెక్టును ఒక్కసారి కూడా సందర్శించకపోవడం ఏమిటని ఆమె ఆక్షేపించారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారని, కానీ తెలంగాణ ప్రభుత్వం నీటి వనరుల వినియోగంలో విఫలమవుతోందని విమర్శించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.కులగణనలో ఓబీసీ కాలమ్ తప్పనిసరిగా ఉండాలని, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధన కోసం దేశవ్యాప్తంగా పోరాడతామని కవిత తెలిపారు. నీట్ పేపర్ లీక్ గురించి ఆమె మాట్లాడుతూ... జాతీయ స్థాయి పరీక్షల పేపర్ లీక్ ఘటనలను కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. తెలంగాణలో ఉన్న రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికే తమ పార్టీ పుట్టిందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నా కుమారుడ్ని నేరస్తుడిగా చూపే ప్రయత్నం చేస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి -** తన కుమారుడు బండి సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తొలిసారిగా స్పందించారు. తన కుమారుడిని ఒక నేరస్తుడిగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో జరిగిన హిందూ ఏక్తా యాత్రలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."ఏ తప్పూ చేయలేదని నా కుమారుడు చెబుతున్నాడు. అతడిని నేను సమర్థించడం లేదు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవిస్తా. కోర్టు నిర్ణయాన్ని శిరసావహిస్తాం" అని బండి సంజయ్ పేర్కొన్నారు. తన కుమారుడిపై జరుగుతున్న దాడిని చూసి కన్నపేగు తల్లడిల్లుతోందని, తన భార్య డిప్రెషన్‌లోకి వెళ్తోందని ఆయన ఉద్వేగానికి లోనయ్యారు. రాజకీయ కారణాలతోనే తన కుటుంబాన్ని రోడ్డు మీదకు లాగుతున్నారని ఆరోపించారు.నేను భయపడుతున్నానని ప్రత్యర్థులు అనుకుంటున్నారని, నేనెప్పుడూ భయపడనని అన్నారు. కుతంత్రాలు చేసిన వారితో పాటు నా కుటుంబం, నా పార్టీని ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టనని బండి సంజయ్ హెచ్చరించారు.గత డిసెంబర్ 31న హైదరాబాద్ శివారులోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో 17 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో విచారణను పర్యవేక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక అధికారిగా నియమించింది. మరోవైపు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ బండి భగీరథ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

## మే నెలాఖరులోగా ఇళ్ల మంజూరు పత్రాలు

**మొదటిపేజీ తరువాయి -** కిలోమీటర్ల దూరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించిందని, దీనివల్ల పేదలకు ప్రయోజనం చేకూరలేదని మంత్రి విమర్శించారు. ఈసారి అలా కాకుండా, లబ్ధిదారులు నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇళ్లు నిర్మించుకునేలా స్థలాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ భూములు అంగుళం అన్యాక్రాంతమైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షలో మల్కాజ్‌గిరిలోని యూఎల్‌సీ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ల అంశం ప్రస్తావనకు రాగా, బాధ్యులైన రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## రైతులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి -** పెద్దపీట వేసింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేసేందుకు ఆమోదం తెలిపారు. ఇంధన భద్రత కోసం ఈ పథకానికి రూ. 37,500 కోట్లు కేటాయించారు. సర్కేజీ - ధోలేరా మధ్య సెమీ హై స్పీడ్ డబుల్ రైల్వే లైన్ నిర్మాణం కోసం రూ. 20,065 కోట్లు మంజూరు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## ఏపీలో భిన్న వాతావరణం

**మొదటిపేజీ తరువాయి -** కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు.నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, దాని అనుబంధ ద్రోణి కారణంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ తెలిపింది.ఇదే సమయంలో, కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన ఎండలు, వడగాల్పులు కొనసాగుతాయని హెచ్చరించింది. ముఖ్యంగా అల్లూరి జిల్లాలోని జీకే వీధి, ముంచింగిపుట్టు, పెదబయలు మండలాలతో పాటు, పోలవరం జిల్లాలోని చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, గుర్తేడు మండలాల్లో వడగాల్పుల ప్రభావం ఉంటుందని తెలిపింది. మంగళవారం కర్నూలు జిల్లా నాగరడోనలో అత్యధికంగా 42.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వర్షాల సమయంలో రైతులు, పశువుల కాపరులు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని అధికారులు సూచించారు. కాగా, ఈ అల్పపీడనం రానున్న బుధవారం సాయంత్రానికి మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



# మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన బండి సాయి భగీరథ్ ను వెంటనేఅరెస్టు చేయాలి

## లింగాల రవికుమార్




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మే 13 :** 17 ఏళ్ల మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మైనర్ బాలిక తమను హనీ ట్రాప్ చేశారని బాధిత కుటుంబ సభ్యులపై బండి సాయి భగీరథ తప్పుడు కేసులు పెట్టడం పట్ల ఎల్ ఆర్ కే తీవ్రంగా ఖండించారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కుమారుడు సాయి భగీరథనుపోలీసులకు అప్పగించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా సహకరించి రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని లింగాల రవికుమార్ హితవు పలికారు బాధిత మహిళ కుటుంబానికి రక్షణ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎల్ ఆర్ కే డిమాండ్ చేశారు

# కన్నాల ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తీర్థానికి వెండి పాత్ర బహుకరణ



**మంథని, మే 13(వార్త సంధ్య) :** మంథని మండలం కన్నాల గ్రామం లోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి మంథని కి చెందిన డాక్టర్ భాస్కర్ లావణ్య దంపతులు దేవాలయంలోని తీర్థానికి వెండి పాత్రను కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య చేతుల మీదుగా దేవస్థానానికి బహుకరిచారు. ఆలయం తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాము. ఈ కార్యక్రమంలో కన్నాల మాజీ ఎంపీటీసీ ప్రసాదరావు దంపతులు, ముసుగుల జగ్గారెడ్డి, డాక్టర్ ఆడిచర్ల సత్యనారాయణ, మేకల రాజయ్య, భక్తులు పాల్గొన్నారు.



## రెడ్డి సంఘం జిల్లా అడహాక్ కమిటీ ఇన్చార్జిగా నియమితులైన చిగిరి సతీష్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 13 (వార్త సంధ్య) :** తెలంగాణ రెడ్డి సంఘం పెద్దపల్లి జిల్లా అడహాక్ కమిటీ ఇంచార్జ్ గా నియమితులైన చిగిరి సతీష్ రెడ్డి. నా నియామకానికి సహకరించిన తెలంగాణ రెడ్డి సంఘం ఆడ హాక్ కమిటీ చైర్మన్ బద్దూరి వెంకటేశ్వర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయిన ఉబెర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మే 13 :** సమావేశంలో పాల్గొన్న ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబెర్ ఇండియా & సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్ , చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ , సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఉబేర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని తెలిపిన సీఇవో ఖోస్రోషాహి. హైదరాబాద్ లో ఉబెర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను విస్తరిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపిన ఉబెర్ సీఇవో . అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్ లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని వివరించిన సీఇవో. భారత్ ఫ్యూచర్ సీటీలో ఉబెర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించిన ఉబెర్ సంస్థ. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబెర్ సీఇవో కి సూచించిన ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబెర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చిన సీఎం.. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచన. ముఖ్యమంత్రి సూచన పైన సమగ్ర అధ్యయనం చేస్తామని చెప్పిన ఉబెర్ ప్రతినిధులు. వ్యాపార విస్తరణకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబెర్ ప్రతినిధులకు హామీ ఇచ్చిన సీఎం.

## సూరయ్యపల్లి గ్రామంలో గ్రామ దేవతల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు**

**భూలక్ష్మి మహాలక్ష్మి సహిత బొడ్రాయి, పెద్దమ్మ తల్లి, పోచమ్మ అమ్మవార్ల ఆశీస్సులు తీసుకున్న దుద్దిళ్ల శ్రీను బాబు**




**మంథని, మే 13(వార్త సంధ్య) :** మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన భూలక్ష్మి,మహాలక్ష్మి సహిత బొడ్రాయి స్థిర ప్రతిష్ట, పెద్దమ్మ తల్లి మరియు పోచమ్మ కొలుపు మహోత్సవ కార్యక్రమంలో బుధవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దుద్దిళ్ల శ్రీను బాబు గ్రామ దేవతల ఆశీస్సులు తీసుకుని గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పంటల సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అలాగే గ్రామ దేవతల పూజలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేశీదర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కౌన్సిలర్లు పెంటరి రాజు, ఎల్లంకి వంశీ, సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్, వరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల మే 16 తేదీన సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులకు జాబ్-మేళా

**15 సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టుల భర్తీ.**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య)మే 13:** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో "అక్షర ఎంటర్ప్రైజెస్ బెంగళూరు" ఆధ్వర్యంలో ఈ నెల 16న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అక్షర ఎంటర్ప్రైజెస్ హైదరాబాద్ లోని సేల్స్ అండ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ లకు చెందిన 15 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు ఎంబీఏ, బి బి ఏ, ఎం కం, బీకాం ఏదైనా డిగ్రీలి చేసిన యువతి యువకులకు 18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ఒక ప్రకటనలో తెలియజేసింది. రూ. నాలుగు లక్షల వార్షిక వేతనం ఉండే ఈ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు (శ్రేయాస్ ఫోన్ నెంబర్ 9343601037) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్థతల సర్టిఫికెట్ల జిరాక్స్ తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,వద్ద నేరుగా మే 16 ,2026 న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

**కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**

**రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలి**

**కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి**

**: కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మే 13 :** మిషన్ మోడ్‌లో పనిచేసి రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ, పురోగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో తలెత్తిన ఇబ్బందులు, సమస్యలపై కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవడంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్ కు తరలించాలని ఆదేశించారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని, అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాలని, ప్రతీ అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల్లో గోడౌన్స్ సమస్య ఉన్నట్లు తెలుస్తోందని, అలాంటి ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలని సూచించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్ట్ పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

అకాల నష్టాన్ని తగ్గించేందుకు ప్రత్యేక వ్యవస్థ

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రతీ ఐ కె.పి సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ప్రతీ రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు. లారీల కొరతను అధిగమించేందుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

పంట కొనుగోళ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు: మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

# పీఏసీఎస్ ఆధ్వర్యంలో అక్రమ ట్రాక్ షిట్ ద్వారా 8 లారీల వడ్లు కొనుగోలు

**వడ్ల కొనుగోలు కేంద్ర అక్రమ ట్రక్ షీట్ల ద్వారా**

**8 లారీల వడ్ల లోడుల అక్రమ రవాణా**

**నిర్వాహణదారులైన పాక్స్ సీఈవో, సూపర్వైజర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గం పై చర్యలు తీసుకోవాలి**

**ప్రజా ధనం లూటీ ఘటనపై తక్షణమే సీబీసీఐడి వారిచే విచారణ జరిపించాలి**

**బీజెపి పార్టీ డిమాండ్**




**మంథని, మే 13(వార్త సంధ్య) :** మంథని మండలం మల్లేపల్లి గ్రామంలో గల వడ్ల కొనుగోలు కేంద్రంను అడ్డగా చేసుకుని అక్రమ ట్రక్ షీట్ ల ద్వారా 8 లారీల వడ్లలోడ్ల ను సుల్తానాబాద్ లో గల రైస్ మిల్లులకు అక్రమంగా రవాణా చేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ఘటన పై బిజెపి పార్టీ ప్రతినిధి బృందం. మల్లె పెల్లి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి నిరీక్షిస్తున్న రైతుల వడ్లను వెంటనే వడ్ల కాంటాల్లో ఎలాంటి కటింగ్ లేకుండా తొందరగా కాంటాలు పెట్టి లారీల ద్వారా వడ్లను తరలించాలని అధికారులను డిమాండ్ చేశారు. కాంటాలు కాక వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న కష్టాలపై ఆరా తీశారు. మల్లె పెల్లి వడ్ల కొనుగోలు కేంద్రంను అడ్డాగా చేసుకొని అక్రమ ట్రక్ షీట్ ల ద్వారా 8 లారీల వడ్లలోడ్ లను తరలించిన వైనం పై బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ ఘటనలో ప్రధాన సూత్రధారులు మరియు పాత్రధారులపై వారి ఆస్తులపై సిబిసిడి చే విచారణ జరిపించి, చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని,వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు . అనంతరం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కి మెమోరాండం ఇచారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వడ్ల కొనుగోలు కేంద్రంను అడ్డగా చేసుకుని మహారాష్ట్రలోని సిరివంచ నుంచి సుల్తానాబాద్ రైస్ మిల్లులకు అక్రమ ట్రక్ షీట్ ల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రం నుంచి ఎనిమిది లారీల వడ్ల లోడ్లను అక్రమంగా రవాణా అయినట్టు టాస్క్ ఫోర్స్ అధికారులు నిర్ధారించారు. ఈ విషయంపై అధ్యయనం చేసి మంథని మండలంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అనేక కొనుగోలు కేంద్రాల పైన జిల్లా కలెక్టర్ మరియు డివిజన్ స్థాయి సంబంధిత రెవిన్యూ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే నిఘా పెట్టి విచారణ జరిపి ఇంకా ఏమైనా అక్రమంగా ధాన్యం రవాణా అయిన లారీలు ఏమైనా ఉంటే వాటిని గుర్తించి వాటి నిర్వహణదారులైన ఫ్యాక్స్ సీఈఓ, సూపర్వైజర్లు మరియు ప్యాక్స్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గం ఈ అక్రమ ధాన్యం రవాణా వెనకాల ఎంత పెద్ద నాయకులు ఉన్నా కూడా వదిలి పెట్టకుండా ఈ ఘటనపై సిబిసిఐడి వారిచే విచారణ జరిపించాలని బిజెపి పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. అదేవిధంగా ప్యాక్స్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుంచి వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు చూసె వారిపై వారి ఆస్తులపై విచారణ జరిపించాలని చట్టపరంగా విచారణ జరిపి ఈ వ్యవహారంలో ఉన్న వారందరి పైన క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి ప్రజాధనాన్ని కాపాడి రైతులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ బిజెపి పార్టీ మంథని కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మంథని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎల్క సదానందం, బిజెపి సీనియర్ నాయకులు బూడిద తిరుపతి, మండల కార్యదర్శి బూడిద విష్ణువర్ధన్,పట్టణ ప్రదాన కార్యదర్శి సామల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దుక్కి... భూమికి బలం, రైతుకు లాభం!

**పంట కోత అనంతరం భూమిని లోతుగా దున్నే "వేసవి దుక్కులు" పద్ధతి రైతులకు దీర్ఘకాలిక లాభాలను అందించే కీలక వ్యవసాయ యాజమాన్య చర్యగా వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మే 13 :** వేసవి ఎండలో భూమిని దున్నడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, చీడపీడల నివారణ, నీటి నిల్వ, పెట్టుబడి తగ్గుదల, దిగుబడి పెరుగుదల వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. నేల గుల్లబారి వేర్ల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు కలుపు మొక్కలు, పురుగుల గుడ్లు, లార్వాల సహజ నియంత్రణ నేలలో సేంద్రియ కర్బనం మరియు మిత్ర సూక్ష్మజీవుల పెరుగుదల వర్షపు నీటి నిల్వ సామర్థ్యం మెరుగుదల సాగు ఖర్చులో తగ్గుదల అవకాశం పంట దిగుబడిలో పెరుగుదల సాధ్యం వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపిన వివరాల ప్రకారం, వేసవి దుక్కుల వల్ల నేల గట్టిపడిన పొరలు పగిలి గాలి ప్రసరణ మెరుగుపడుతుంది. భూమిలోని పోషకాలు సమానంగా కలవడంతో మొక్కల వేర్లు లోతుగా పెరిగి పోషకాలను సమర్థవంతంగా గ్రహిస్తాయి. వేసవి ఎండ తీవ్రత కారణంగా నేలలో దాగి ఉండే హానికర పురుగుల గుడ్లు, లార్వాలు, కోశస్థ దశలు బయటకు వచ్చి ఎండకు నశిస్తాయి. పక్షులు వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల సహజ నియంత్రణ జరుగుతుంది. దీంతో పురుగుమందుల వినియోగం గణనీయంగా తగ్గుతుంది. అలాగే ఎండు తెగుళ్లు, వేరు కుళ్లు వంటి వ్యాధులకు కారణమయ్యే శిలీంధ్ర బీజాలు అధిక ఉష్ణోగ్రతల వల్ల నశించి పంట కాలంలో వ్యాధుల తీవ్రత తగ్గుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం చీడపీడల ప్రభావం కూడా తగ్గే అవకాశం ఉంది. వేసవి దుక్కుల వల్ల భూమిలోని పంట అవశేషాలు, ఎండు గడ్డి తదితరాలు మట్టిలో కలిసిపోయి క్రమంగా సేంద్రియ కర్బన పదార్థంగ మారతాయి. దీనివల్ల నేలలో సేంద్రియ కర్బనం పెరిగి భూసారం మెరుగుపడుతుంది. మిత్ర సూక్ష్మజీవుల వృద్ధికి కూడా ఇది అనుకూల పరిస్థితులు కల్పిస్తుంది. వేసవి దుక్కుల వల్ల భూమిలో గాలి ప్రసరణ, తేమ నిల్వ, సేంద్రియ పదార్థాల కలయిక మెరుగుపడటంతో వానపాములకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. దీంతో వానపాముల సంతతి పెరిగి నేల మరింత గుల్లగా మారుతుంది. వానపాములు భూమిలో సహజంగా సొరంగాలు తయారు చేయడం వల్ల నీరు, గాలి సులభంగా లోనికి చేరి భూసారం పెరగడానికి సహాయపడుతుంది. నీటి యాజమాన్యంలో కూడా వేసవి దుక్కులు కీలక పాత్ర పోషిస్తాయి. దుక్కి చేసిన భూమి గుల్ల బారడం వలన తొలి వర్షపు నీటిని భూమిలోకి ఇంకించుకుంటుంది. దీనివల్ల భూమిలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండి వర్షాభావ పరిస్థితుల్లో కూడా పంట నిలబడే అవకాశాలు పెరుగుతాయి. ఆర్థికంగా కూడా ఈ పద్ధతి రైతులకు మేలు చేస్తుంది. కలుపు నివారణ, పురుగుమందుల ఖర్చులు తగ్గడం వల్ల రైతులకు ఖర్చు ఆదా అవుతుంది. అదనంగా దిగుబడి పెరగడం ద్వారా మరింత ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. రైతులకు సూచనలు: పంట కోత పూర్తయిన వెంటనే భూమిలో స్వల్ప తేమ ఉన్నప్పుడు దుక్కులు చేయాలి భూమిని లోతుగా దున్నడం ఉత్తమం వీలైతే భూమిని ఏటవాలుగా దున్నడం ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఎక్కువగా ఇంకుతుంది దుక్కుల అనంతరం పంట అవశేషాలను భూమిలో కలపడం ద్వారా సేంద్రియ కర్బనం పెరుగుతుంది వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తూ, వేసవి దుక్కులను కేవలం ఒక వ్యవసాయ పనిగా కాకుండా, భూమి ఆరోగ్యాన్ని కాపాడే దీర్ఘకాలిక పెట్టుబడిగా భావించాలని పేర్కొన్నారు. ఈ పద్ధతిని పాటించడం ద్వారా భూసారం పెరగడంతో పాటు సాగు ఖర్చు తగ్గి, లాభసాటి వ్యవసాయం సాధ్యమవుతుందని తెలిపారు.

**శ్రీ. డా.బి. గోపి , ఐ.ఏ.ఎస్, వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ ,హైదరాబాద్, తెలంగాణ.**

## పెళ్లి పేరుతో మోసం సస్పెండెడ్ ఎస్సై సురేష్ అరెస్ట్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతో పాటు లైంగిక వేధింపులకు గురిచేసిన ఆరోపణలపై సస్పెండెడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) సురేష్‌ను కూకట్‌పల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. కల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తూ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న సురేష్, ఒక మహిళను పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు సమాచారం. దీనిపై బాధితురాలు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా తనను వేధిస్తున్నాడని, పెళ్లి మాట ఎత్తితే తప్పించు కుంటున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) కింద లైంగిక వేధింపులు, నమ్మకద్రోహం వంటి సెక్షన్ల ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాథమిక విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో సురేష్‌ను ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై మరిన్ని వివరాల కోసం పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గ సమస్యలపై కమిషనర్ సృజనకు బండి రమేష్ వినతి



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ బుధవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( సిఎంసి) కమిషనర్ సృజనను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు పౌర సమస్యలపై ఆమెతో విస్తృతంగా చర్చించి, వినతిపత్రం అందజేశారు. హౌసింగ్ బోర్డు నుండి హాఫీజ్‌పేట్ వెళ్లే ప్రధాన రహదారిని విస్తరించి, కొత్త రోడ్డు పనులు చేపట్టాలి.అసంపూర్తిగా ఉన్న స్వాన్ లేక్ నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. భువన విజయం షటిల్ గ్రౌండ్ నిర్వహణను ప్రైవేట్ వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకుని, జిహెచ్ఎంసి ఆధ్వర్యంలోనే కొనసాగించాలి. కేపీహెచ్‌బీ కాలనీ పరిధిలోని ఎమినిటీస్ స్థలాలకు తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.కేపీహెచ్‌బీలో జిల్లా గ్రంథాలయ సంస్థను ఏర్పాటు చేయడంతో పాటు, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్‌కు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ కేటాయించాలి.అల్లాపూర్ స్మశాన వాటిక పెండింగ్ పనులను పూర్తి చేసి, జూన్ 2వ తేదీన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. బండి రమేష్ విన్నపాలపై కమిషనర్ సానుకూలంగా స్పందించారని, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
RNI TGTEL/25/A5065



# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూన్ 10న లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక**

**1వ, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 13(వార్త సంధ్య) :** 2026-27 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పాఠశాలల్లో 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో 70 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 73 సీట్లు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1 లక్ష 50 వేల లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షల లోపు ఉండాలని,1వ తరగతి నాన్ రెసిడెన్షియల్ ప్రవేశం కోరే విద్యార్థులు 01.06.2019 నుండి 31.05.2020 మధ్య జన్మించి ఉండాలి, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను మే 16 నుండి జూన్ 05 వరకు జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో (కులం, ఆదాయం, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 06వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 10న లాటరీ పద్ధతి ద్వారా సీట్ల కేటాయింపు నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ నెంబర్లు 9618844454, 9989354155 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

**పోక్సో కేసులో కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్**

**లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 13 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసులో వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న భగీరథ్ కు చట్టపరంగా కఠిన శిక్ష విధించాలని వారు కోరారు. ఈ కేసులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొమ్ముకాస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, గట్టు మల్ల సర్పంచ్ బట్టు కనకరాజు, మాజీ సర్పంచులు కోరమ్ చంద్రశేఖర్, తాడూరి రజాక్, ప్రశాంత్ నగర్ ఉపసర్పంచ్ ఎర్రబడి శ్రీను, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, బీఆర్ఎస్ నాయకులు గడ్డిగుట్ట వెంకటేష్, ఉపసర్పంచ్ బట్టు రవి, కల్లు గడ్డ సురేష్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, హుస్సేన్, చిన్న నాయక్, బోడ బాలు, రేగల రమేష్, మల్లేష్, పాపిడి పోయిన సంతోష్, సంపత్, బోసు శివ, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన -- ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 13 (వార్త సంధ్య) :** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ గడ్డం వంశీకృష్ణ బుధవారం సందర్శించి అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం తూకం విధానం, కొనుగోలు ప్రక్రియ, నిల్వ సౌకర్యాలపై రైతులు వ్యక్తం చేసిన ఇబ్బందులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారితో మాట్లాడిన ఎంపీ, రైతుల సమస్యలను పట్టించుకోకపోవడంపై నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందో ఆరా తీశారు. మార్కెట్ యార్డులో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, పారదర్శక తూకం విధానం మరియు వేగవంతమైన కొనుగోలు ప్రక్రియ అమలు చేయాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు న్యాయం జరగడం తన ప్రాధాన్యత అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# బక్రీద్ నేపథ్యం లో అర్ధరాత్రి చెక్‌పోస్ట్ తనిఖీ

**అక్రమ పశువుల రవాణాపై కఠిన నిఘా పెట్టాలని ఆదేశం**

**ప్రతి వాహనాన్ని పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని సూచనలు**

**చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, మే 13 (వార్త సంధ్య) :** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలను పటిష్టం చేయడంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టుల పనితీరును జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. ఇందులో భాగంగా కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చెక్‌పోస్ట్ ద్వారా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పశువుల రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు, ఇతర డాక్యుమెంట్లను పరిశీలించాలని ఆదేశించారు. అనుమానాస్పదంగా కనిపించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పోలీసులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. షిఫ్ట్ విధానంలో సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా ప్రవర్తించే వ్యక్తులు లేదా పారిపోయే వాహనాల సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారులకు చేరవేయాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ పేర్కొన్నారు.

# స్మార్ట్ హెల్త్ కేర్ క్లినిక్ అండ్ ఫార్మసీ ఘనంగా ప్రారంభం





**ఎల్బీనగర్, మే 13 (వార్త సంధ్య):** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్లోని లోని వైదేహి నగర్ లో ఆర్.శ్రీకాంత్ నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ హెల్త్ కేర్ క్లినిక్ అండ్ ఫార్మసీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాధారణ వైద్యం ఆరోగ్య పరీక్షలు కన్సల్టేషన్ వంటి సేవలను ఒకే చోట స్థానిక ప్రజలకు అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు శ్రీకాంత్ మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందరికీ అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించడమే తమ యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. నిపుణులైన వైద్యుల తో ప్రజలకు తమ సేవలు అందిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి అత్యవసర వైద్య చికిత్స, శాంపిల్ కలెక్షన్స్ వంటి డయాగ్నస్టిస్ సేవలు ఇంటి వద్దకు వచ్చి అందిస్తామని ప్రజలు తమ సేవలను వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరుష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ అండ్ ఎండి బి. కృష్ణ యాదవ్, స్థానిక నాయకులు ముద్దగౌని సతీష్ గౌడ్, కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ప్రీమియర్ లీగ్ (కేఎల్ప) విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.**

**ఫైనల్ మ్యాచ్ వీక్షించిన దుద్దిల్ల శ్రీను బాబు**

**బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన దుద్దిల్ల శ్రీను బాబు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 13(వార్త సంధ్య) :** కమాన్ పూర్ గ్రామంలో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం నిర్వహించిన కమాన్ పూర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ (కేఎల్పీ) టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను బుధవారం వీక్షించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, మాజీ శాసనసభ్యులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఐపీల్ తరహాలో కేపీఎల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు.యువత విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా రాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయని పేర్కొన్నారు.ప్రతిరోజూ వ్యాయామం, క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత ఫిట్‌నెస్‌ను కాపాడుకోవచ్చని, చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని సూచించారు. గ్రామీణ యువతలో అపారమైన ప్రతిభ దాగి ఉందని, ఇలాంటి టోర్నమెంట్లు వారికి తమ ప్రతిభను నిరూపించుకునే మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా మరింత కష్టపడి ముందుకు సాగాలని యువకులకు సూచించారు. గెలుపు వినయాన్ని నేర్పితే, ఓటమి అనుభవాన్ని నేర్పుతుందని, ప్రతి క్రీడాకారుడు స్పోర్టివ్ స్పిరిట్‌తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మద్యం, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. శ్రీ పాద రావు స్మారకర్థం నిర్వహించిన కేపీల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ కి ,టోర్నమెంట్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, యువకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతుల్లో జాప్యం లేకుండా వెంటనే అన్‌లోడింగ్ పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు అనుమతించొద్దు**

**లారీ చేరిన 24 గంటల్లోపు ధాన్యం అన్‌లోడింగ్ పూర్తి చేయాలి**

**హమాలీల సమస్య ఉన్న చోట వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి**

**రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయంతో నిర్వహించాలి**

**పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు సుల్తానాబాద్ లోని పలు రైస్ మిల్లులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 13( వార్త సంధ్య) :** పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి, పూసాల, సుగ్లాంపల్లి ప్రాంతాల్లో గల పలు రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం దిగుమతి, అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. కాట్నపల్లిలోని పల్లా ఇండస్ట్రీస్, శివపార్వతి రైస్ మిల్, రీషి రైస్ మిల్, రంగనాథ రైస్ మిల్, శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్, పూసాల శివసాయి రైస్ మిల్, మణికంఠ రైస్ మిల్, సుగ్లాంపల్లి రాధారమణ రైస్ మిల్లులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్‌లు, అక్రమ కోతలు అనుమతించబోమని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే స్వీకరించాలని సూచించారు. లారీ రైస్ మిల్లుకు చేరిన 24 గంటల్లోపు ధాన్యం అన్‌లోడింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. పీపీసీలు, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత లేదా ఇతర సమస్యలు ఉన్నచోట వెంటనే అవసరమైన చర్యలు తీసుకొని సమస్యను అధిగమించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు.ఈ పర్యటనలో డీటీసీఎస్ మహేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ఫలాలు 100 శాతం ప్రజలకు చేరాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**5 నుండి 10 సంవత్సరాలు నిలిచేలా మౌలిక వసతుల కల్పన**

**తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొనాలి**

**డ్రాప్ అవుట్లు, గైర్హాజరు విద్యార్థులపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**మౌలిక వసతుల పైనే కాకుండా విద్యా ప్రమాణాలపై కూడా సమీక్ష చేయాలి**

**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమం పై ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 13(వార్త సంధ్య) :** ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి , అందిస్తున్న నాణ్యమైన విద్య ఫలాలు 100 శాతం ప్రజలకు చేరేలా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రాణాలకు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా శాఖకు సంబంధించిన కార్యక్రమాలు పై సర్పంచులు, కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గత రెండేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

కొత్త తరగతి గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సమస్యల పరిష్కారం, పెయింటింగ్ తదితర పనులు చేపట్టామని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోందని, రాబోయే 5 నుండి 10 సంవత్సరాల వరకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు సృష్టిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కోరారు. పనుల నాణ్యతను కాపాడేలా చూడాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా అవసరమైన మార్పులు సూచించవచ్చని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పిల్లల విద్యా నాణ్యత పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించారు. డ్రాప్ అవుట్లు, తరచూ గైర్హాజరు అయ్యే విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరులో పారదర్శకత కోసం పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే మొదటిసారిగా ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేసిందని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు ఎలా బోధిస్తున్నారు, పిల్లలకు అంశాలను సులభంగా ఎలా అర్థమయ్యేలా చెబుతున్నారు అనే అంశాల వరకు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో బోధన నాణ్యతలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రస్తుతం సుమారు 60 శాతం మందికి మాత్రమే చేరుతోందని, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వామ్యం అయితే నాణ్యమైన విద్య ఫలాలు 100 శాతం ప్రజలకు చేరుతాయని అన్నారు. అధికారులు అన్ని వివరాలు అందిస్తారని, స్థానిక ప్రజాప్రతినిధులు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి బోధన విధానం, విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధి ఎలా జరుగుతోందో పరిశీలించి సూచనలు ఇవ్వాలని కోరారు. కేవలం మౌలిక వసతులపైనే కాకుండా విద్యా ప్రమాణాలపై కూడా సమీక్ష చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం. షేక్ ,సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేశం, జిసిడిఓ కవిత, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి పల్లెకు బిటి రోడ్డు.. సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**కోటి వ్యయంతో కంకరమిల్లు గోపతండా బిటి రోడ్డుకు శంకుస్థాపన**

**గ్రామీణ రహదారుల అభివృద్ధితోనే ఆర్థిక పురోగతి సాధ్యం**

**ప్రతి గడపకు అభివృద్ధి ఫలాలు అందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 13 (వార్త సంధ్య) :** నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు గ్రామీణ రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారానే గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ.1 కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికి బిటి, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాలన్నదే తమ ప్రధాన అజెండా అని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచే మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని, నిధుల వినియోగంలో పూర్తిస్థాయి పారదర్శకత పాటిస్తూ నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా రహదారి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కట్టుబడి పనిచేస్తున్నానని, ప్రతి గడపకు అభివృద్ధి ఫలాలు అందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పీఆర్ డీఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మదా, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, వాసిరెడ్డి మురళి, సర్వారం సర్పంచి భూక్యా సునీత, విద్యానగర్ సర్పంచి భూక్యా శాంతి, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



# క్వింటాకు 5 కిలోల తరుగు..

**రైతులపై నిలువు దోపిడీ**

**కోత పెట్టిన సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేయాలి**

**కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారుల వైఫల్యం**

**అన్నదాతలకు జరుగుతున్న అన్యాయం పై ఉన్నతాధికారులు స్పందించాలి**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 13 (వార్త సంధ్య):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు ఐదు కిలోల తరుగు తీయడం రైతులను నిలువు దోపిడీ చేయడమేనని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని తక్షణమే నిలిపివేసి, తరుగు పేరుతో కోత పెట్టిన సొమ్మును రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని పెనగడప గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఐకేఎస్ జిల్లా ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే, తరుగు పేరుతో అడ్డగోలుగా కోతలు విధించడం దారుణమన్నారు. క్వింటాకు ఐదు కిలోల వరకు కోత పెట్టడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు తరుగు పేరుతో కోత పెట్టిన ధాన్యం విలువను లెక్కకట్టి, ఆ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో తక్షణమే జమ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. రైతులకు జరుగుతున్న అన్యాయంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, గిడ్డంగి సౌకర్యం, తాగునీరు, ఎండ తగలకుండా నీడ వంటి కనీస సౌకర్యాలు కూడా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ధాన్యం సేకరణ చేపట్టాలని, నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, నీడలా సుధాకర్, కట్ట నాగయ్య, ఉదయ్, నవీన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌ను యథాతథంగా కొనసాగించాలి

**- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, మే 13:** ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధి లోని వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌ను యథా తథంగా కొనసాగించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర సింహ ని సచివాలయంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కొన్ని తప్పుడు నిర్ణయాలు మానుకోవాలి అని అన్నారు. వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌ను మహేశ్వరం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు అప్పగించే ప్రతిపాదనతో పాటు, అక్కడి రెగ్యులర్, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ఇతర ఆసుపత్రులకు బదిలీ చేసే ప్రక్రియపై ఆసుపత్రి సిబ్బంది తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ పరిసర కాలనీల ప్రజలకు, చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు కీలక వైద్య సేవలు అందిస్తున్న ముఖ్య కేంద్రంగా కొనసాగుతోందని, ఆసుపత్రి మార్పు లేదా సిబ్బంది బదిలీల వల్ల స్థానిక ప్రజలకు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం ఉన్న సిబ్బందితోనే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌ను కొనసాగించాలని మంత్రి ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ హాస్పిటల్ మరియు సిబ్బంది విషయంలో అధికారులతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవిముదిరాజ్, మధుసాగర్, ఏరియా హాస్పిటల్ సిబ్బంది శివకుమార్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రోగులు, వారి బంధువులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి**

**రేడియాలజీ, ఆప్టమాలజీ, డెంటల్ సేవలను మరింత మెరుగుపర్చాలి**

**ఐడీఓసీలో జిల్లా ఆసుపత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 13( వార్త సంధ్య) :** జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా ఆసుపత్రికి సంబంధించిన అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తూ విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది కూడా రోగులు, వారి కుటుంబ సభ్యులతో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. రోగులతో వ్యవహరించే విధానంపై నర్సులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో రేడియాలజీ, ఆప్టమాలజీ, డెంటల్ ఓపి సేవలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. రోగుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ ఫిజియోథెరపీ సేవల నాణ్యత ఏమాత్రం తగ్గకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని నిరంతరం శుభ్రంగా ఉంచాలని, రోగుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అవసరమైతే అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని సూచించారు. రోగులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో టీ షాప్‌కు వెళ్లి షాప్ నడిపిస్తున్న పెద్దావిడ ను సత్కరించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 13 (వార్త సంధ్య) :** పెద్దపల్లి పట్టణంలోని ఒక చిన్న టీ షాప్‌కు వెళ్లిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, తన కాళ్ల మీద తాను నిలబడి జీవనం సాగిస్తున్న మహిళను ఆప్యాయంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. కట్టెల పొయ్యి, గ్యాస్ పొయ్యి ఉపయోగించకుండా ఎలక్ట్రిక్ పొయ్యితో టీ తయారు చేస్తూ పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా జీవనం సాగిస్తున్న ఆమెను అభినందించారు. గ్యాస్ కొరత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, పొగరహిత విధానాన్ని ఎంచుకుని పర్యావరణాన్ని కాపాడుతున్నందుకు ఆమెను శాలువాతో సత్కరించారు. ఆమె చేత తయారైన టీని అక్కడే ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఆమెతో కలిసి సెల్ఫీ కూడా దిగుతూ, స్వయం సమర్థతతో జీవించే ఆమె తీరును ప్రశంసించారు. వయస్సుతో సంబంధం లేకుండా సాంకేతిక మార్పులను స్వీకరించడం సమాజానికి ఆదర్శమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మార్పులు అవసరమని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలను విజయవంతం చేయండి


**- శ్రీ శ్రీ కళావేదిక జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్**




**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, మే 13:** తెలుగు సాహిత్యం, తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు సంప్రదాయాలు మరియు తెలుగు వైభవాన్ని విశ్వవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేయాలనే మహత్తర సంకల్పంతో, వచ్చే జూన్ 6 మరియు 7 తేదీలలో రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలో "7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు" ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో, అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సంస్థ "శ్రీ శ్రీ కళావేదిక" ఆధ్వర్యంలో ఈ మహాసభలు నిర్వహించబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ నలుమూలల నుండి తెలుగు సాహితీవేత్తలు, కవులు, రచయితలు, కళాకారులు, భాషాభిమానులు ఒకే వేదికపై తెలుగు సాహితీ జెండాను ఎగురవేయడం ఈ మహాసభల ప్రత్యేకతగా నిలుస్తుందని తెలిపారు. ఈ మహాసభలలో సాహిత్య విభాగంలో ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులు, పత్ర సమర్పణలు, పుస్తకావిష్కరణలు, పద్య కవిసమ్మేళనం, బాల కవి సమ్మేళనం, అష్టావధానం వంటి కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని చెప్పారు. అలాగే సాంస్కృతిక విభాగంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు, జానపద నృత్యాలు, గిరిజన నృత్యాలు, కోలాటం, సాంప్రదాయ నృత్యాలు, ట్రాక్ సింగింగ్, మిమిక్రీ, ఇంద్రజాల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించనున్నాయని రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్యం, సంస్కృతి, కళారంగాలన్నీ ఒకే వేదికపై సమన్వయంతో నిర్వహించబడనున్నాయని పేర్కొన్నారు. యువ కళాకారులు, యువ కవులకు ఈ మహాసభల్లో ప్రత్యేక స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సభలను విజయవంతం చేయడానికి సాహిత్యాభిమానులు, కళాకారులు, కవులు, రచయితలు విస్తృతంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చైతన్య సారస్వత పరిషత్ చైర్మన్, అమలాపురం కిమ్స్ అధినేత మరియు గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కె.వి. సత్యనారాయణరాజు (చైతన్యరాజు) సౌజన్యంతో, శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ నేతృత్వంలో సభలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. సభల కన్వీనర్‌గా శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ టి. పార్థసారథి, కోఆర్డినేటర్‌గా శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం వ్యవహరి స్తున్నారని చెప్పారు. గతంలో అంతర్వేది, తాడేపల్లిగూడెం, తిరుపతి, ఏలూరు, మంచిర్యాల ప్రాంతాల్లో ప్రపంచ తెలుగు సాహిత్య సభలు విజయవంతంగా నిర్వహించిన విషయం విదితమేనని పేర్కొన్నారు. దేశ విదేశాల నుండి సాహిత్యాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్ కోరారు. ఈ మహాసభల ఏర్పాట్లు కూడా ప్రత్యేకంగా చేపడుతున్నట్లు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. సుమారు 5000 మంది వరకు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా నమోదు ప్రక్రియ, అల్పాహారం, భోజన వసతులు తదితర ఏర్పాట్లను సమగ్రంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మహాసభల నిర్వహణ కోసం శ్రీ శ్రీ కళావేదిక ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి జిల్లా మరియు ప్రతి రాష్ట్రం నుంచి సమన్వయకర్తలను నియమించినట్లు తెలిపారు. కవులు, కళాకారులు, అతిథుల సౌకర్యాలు, వసతి, మార్గదర్శకత వంటి అంశాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి, వారితో నిరంతర అనుసంధానం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా ఈ మహాసభల్లో కవులుగా, కళాకారులుగా లేదా సమన్వయకర్తలుగా తమ పేర్లు నమోదు చేసుకుని ఈ బ్రహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనుకునే వారు నేరుగా తనను గానీ, లేదా సంస్థకు సంబంధించిన కమిటీ సభ్యులను గానీ సంప్రదించవచ్చని గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రతి రిజిస్ట్రేషన్ చేసుకున్న సభ్యులకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందిస్తున్న ఏకైక సంస్థ తమ శ్రీ శ్రీ కళావేదికేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఈ మహత్తర కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక సంస్థ తరపున తనకు అవకాశం కల్పించి, నిరంతరం ప్రోత్సహిస్తున్న శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్, కళారత్న డా. కత్తిమండ ప్రతాప్ కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ది మినిస్టర్ తుమ్మల ...




**నలభై ఏళ్ల మంత్రిత్వ ప్రస్థానం..**

**నాలుగు సీఎంల కేబినెట్‌లో అరుదైన రికార్డు**

**1986 నుంచి 2026 వరకు ప్రజాసేవలో చెరగని ముద్ర**

**నేటితో 40 సంవత్సరాల రాజకీయం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై ప్రత్యేక కథనం**



**ఖమ్మం, మే 13 (వార్త సంధ్య) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లోనూ తనదైన ప్రత్యేక ముద్ర వేసిన నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. 1986 మే 14న అన్న ఎన్టీఆర్ కేబినెట్‌లో తొలిసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మల.. 2026 నాటికి నలభై ఏళ్ల మంత్రిత్వ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, కేసీఆర్, ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్‌లలో కూడా మంత్రిగా కొనసాగిన అరుదైన నాయకుడిగా తుమ్మల రికార్డు సృష్టించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం మంత్రిగా పనిచేసిన నాయకుల్లో తుమ్మల పేరు ప్రత్యేకంగా నిలిచింది.



**నాలుగు సీఎంలతో మంత్రిగా ప్రస్థానం :**

1986 మే 14 ఎన్టీఆర్ కేబినెట్‌లో తొలి ప్రమాణ స్వీకారం
1995 అక్టోబర్ 8 చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి
2014 డిసెంబర్ 16 కేసీఆర్ కేబినెట్‌లో మంత్రి
2023 డిసెంబర్ 7 రేవంత్ రెడ్డి కేబినెట్‌లో వ్యవసాయ శాఖ మంత్రి

**ఇరిగేషన్ నుంచి ఆర్ అండ్ బీ వరకు కీలక శాఖలు :**

తుమ్మల చిన్న నీటి పారుదల శాఖతో రాజకీయ పరిపాలన ప్రారంభించి.. మేజర్ & మీడియం ఇరిగేషన్, ఎక్సైజ్, ప్రొహిబిషన్, ఆర్ అండ్ బీ వంటి కీలక శాఖలను సమర్థంగా నిర్వహించారు. వాగులు, వంకలు, నదులపై లోతైన అవగాహనతో సాగు నీటి ప్రాజెక్టుల రూపకల్పనలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

**రహదారులు అభివృద్ధికి బాటలు :**



పల్లెల అభివృద్ధికి రహదారులే మూలం అన్న నమ్మకంతో తుమ్మల పని చేశారు. కోయగూడాల్లో రోడ్లు లేక ప్రజలు పడిన ఇబ్బందులను చిన్నతనంలోనే చూసిన ఆయన.. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారు. సూర్యాపేటదేవరపల్లి, కోదాడకురవి, అమరావతి నాగపూర్ జాతీయ రహదారుల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.

**సీతారామ ప్రాజెక్ట్‌కు ప్రధాన శక్తి :**



గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో సీతారామ ప్రాజెక్ట్ కోసం తుమ్మల నిరంతరం కృషి చేశారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్ట్‌కు పునాది పడగా.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పనులు వేగంగా పూర్తి దశకు చేరుకున్నాయి. భక్త రామదాసు ప్రాజెక్ట్, ఎన్టీఆర్ కెనాల్, వైరా లింక్ కెనాల్, మంచుకొండ ఎత్తిపోతల పథకం వంటి ప్రాజెక్టులు రైతాంగానికి వరప్రసాదాలుగా మారాయి.

**పామాయిల్ సాగుకు మార్గదర్శి :**

ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలి పామాయిల్ మొక్క నాటించి రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు శ్రీకారం చుట్టిన నాయకుడు తుమ్మల. ప్రస్తుతం తెలంగాణను దేశంలో ఆయిల్ పామ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా వ్యవసాయ శాఖ మంత్రిగా కృషి చేస్తున్నారు.

**ఖమ్మం ఆధునిక రూపశిల్పి :**

ఖమ్మం నగర అభివృద్ధిలో తుమ్మల దార్శనికత స్పష్టంగా కనిపిస్తుంది. ఖమ్మం బైపాస్ రోడ్డు, మున్నేరు కేబుల్ బ్రిడ్జ్, లకారం ట్యాంక్ బండ్, ఖిల్లా రోప్‌వే, అర్బన్ పార్క్, సర్దార్ పటేల్ స్టేడియం, మోడల్ మిర్చి మార్కెట్, రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి పనులు ఆయన విజన్‌కు నిదర్శనాలు.

**మూడు పార్టీల్లో మంత్రిగా అరుదైన ఘనత :**

తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లలో.. టీఆర్ఎస్‌లో కేసీఆర్ కేబినెట్‌లో.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా కొనసాగుతూ మూడు పార్టీల్లో పనిచేసిన అరుదైన నాయకుడిగా తుమ్మల నిలిచారు. ప్రజా సేవే లక్ష్యం పదవులు శాశ్వతం కావని.. చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయని నమ్మిన తుమ్మల.. అవినీతి రహిత పరిపాలన, అజాత శత్రుత్వం, గాంధేయ రాజకీయాలతో ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఎన్టీఆర్ కేబినెట్‌లో తొలిసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నలభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఇవే మా వార్త సంధ్య దినపత్రిక తరుపున వారి అభిమానుల తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# రైతుల ఖాతాల్లోకి రూ. 4,520 కోట్లు

# 30 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మే 13 :** 2025-26 రబీ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు పౌరసరఫరాల శాఖ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తోంది. ఇప్పటి వరకు విజయవంతంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎలాంటి జాప్యం లేకుండా కనీస మద్దతు ధర కింద రూ. 4,520 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది. రైతులు సన్న దొడ్డు రకాల ధాన్యాన్ని భారీగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేయగా, మిగిలిన 21 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యాన్ని సేకరించడం జరిగింది. ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, భారీగా వస్తున్న ధాన్యాన్ని సేకరించేందుకు అన్ని జిల్లాల్లో కలిపి మొత్తం 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఈ విస్తృతమైన క్షేత్రస్థాయి వ్యవస్థలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 4,350 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 3,563 కేంద్రాలు, ఇతర అనుబంధ సంస్థల ద్వారా 662 కేంద్రాలు నడుపబడుతున్నాయి. కొనుగోలు కార్యకలాపాలు సజావుగా సాగడానికి మరియు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని పూర్తిగా సంరక్షించడానికి, పౌరసరఫరాల శాఖ ముందస్తుగానే ఈ కేంద్రాల వద్ద 18.6 కోట్ల గన్నీ బ్యాగ్‌లను మరియు తగిన సంఖ్యలో టార్పాలిన్లను సిద్ధంగా ఉంచింది. క్షేత్రస్థాయిలో నిల్వల సమస్య తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలు ప్రతిరోజూ కొత్త ధాన్యాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉండేలా, పౌరసరఫరాల శాఖ వేగవంతమైన రవాణా కార్యకలాపాలను అమలు చేస్తోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా నేరుగా కేంద్రాల నుండి మిల్లులకు తరలించడానికి లారీలు, ట్రాక్టర్లు, డీసీఎం లతో కూడిన సుమారు 11,500 రవాణా వాహనాలను అందుబాటులో ఉంచింది. అంతేకాకుండా, లోడింగ్ అన్‌లోడింగ్ ప్రక్రియలను దగ్గరుండి పర్యవేక్షించడానికి, పారదర్శకతను నిర్ధారించడానికి కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద కూడా ప్రత్యేక అధికారులను వ్యూహాత్మకంగా నియమించింది. హమాలీల కొరతను అధిగమించడానికి, భారీగా వస్తున్న ధాన్యాన్ని సజావుగా నిర్వహించడానికి రైతుల ప్రయోజనాలను కాపాడుతూ కొనుగోళ్లను వేగవంతం చేయడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొనుగోలు కేంద్రాలు గోదాములలో ధాన్యం నిర్వహణ ఛార్జీలను (హమాలీ రేట్లు) అధికారికంగా క్వింటాల్‌కు రూ. 17/- కి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించి మరో ముఖ్యమైన పరిణామంలో, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2025-2026 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు గానూ 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్‌ను కేటాయించింది. పౌరసరఫరాల శాఖ బలమైన సమన్వయం, రోజువారీ పర్యవేక్షణ త్వరితగతిన స్పందించడం అనే మూడు ప్రధాన సూత్రాలపై కట్టుబడి పనిచేస్తోంది. ఈ విధానాలతో రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తోంది. రైతులు తమకు ఏవైనా సందేహాలు, సమస్యలు ఉన్నా లేదా సహాయం కావాలన్నా పౌరసరఫరాల శాఖకు చెందిన టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1967 ను సంప్రదించగలరు.



# ‘డబుల్ ఇంజిన్’ కాదు... ‘డబుల్ లీకేజీ’ సర్కార్!

## నీట్ కుంభకోణంతో లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు నాశనం

## పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోస్తున్నారు....

## 42 గంటల ముందే నీట్ పేపర్ బయటకు రావడం దేశానికి అవమానం

## బీజేపీ, బీఆర్ఎస్ పాలనల్లో యువత భవిష్యత్తుతో చెలగాటం

## జీళ్లచెరువు ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి ఫైర్



**ఖమ్మం జిల్లా బ్యూరో, మే 13 (వార్త సంధ్య) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన అసమర్థతతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. “డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అభివృద్ధి కాదు.. పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనా?” అంటూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్లచెరువులో నిర్వహించిన ‘ప్రజా దర్బార్’ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇటీవల వెలుగులోకి వచ్చిన నీట్ పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు. పరీక్షకు 42 గంటల ముందే ప్రశ్నాపత్రాలు బయటకు రావడం దేశ విద్యా వ్యవస్థకు మచ్చ అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది, తెలంగాణలో సుమారు 70 వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం కారణంగా తీవ్రంగా నష్టపోయారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమీ జరగనట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ పాలనను కూడా మంత్రి విమర్శించారు. “గత పదేళ్ల దొరల పాలనలో గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు పేపర్ లీకేజీలు జరిగాయి. అప్పటి మంత్రుల పీఏలే జిరాక్స్ సెంటర్లలో పేపర్లు అమ్మారు” అని ఆరోపించారు. ఇంటర్ ఫలితాల తారుమారుతో 28 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేశారు. ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నియామక సంస్థలను ప్రక్షాళన చేసి పారదర్శకంగా 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని మంత్రి తెలిపారు. అనంతరం జీళ్లచెరువు క్లస్టర్ పరిధిలోని 13 గ్రామ పంచాయతీల ప్రజల నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, భూ సమస్యలకు సంబంధించిన వినతులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. న్యాయమైన ప్రతి సమస్యను 100 శాతం పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.





# జర్నలిస్టుల ఇళ్లస్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలి

**-ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి**

**-సొసైటీలన్నీ సమిష్టిగా సహకరించాలి**

**-మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్, మే 13 (వార్త సంధ్య) :** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రారంభమైన జర్నలిస్టుల ఇళ్లస్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి కోరారు. బుధవారం హైదరాబాద్ లోని మీడియా అకాడమీలో జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపుతోందని అన్నారు. మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 21న జరుగనున్న కేబినెట్ సమావేశం నాటికి హైదరాబాద్ లో ఉన్న అన్ని సొసైటీల పూర్తి వివరాలను, జర్నలిస్టుల సంఖ్యతో కూడిన నివేదికను తయారు చేయాలని అన్నారు. ఇందుకు అన్ని సొసైటీలు సమిష్టిగా సహకరించాలని ఆయన కోరారు. అర్హులైన జర్నలిస్టులను మాత్రమే జాబితాలో చేర్చాలని ఆయన సొసైటీల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఈ సొసైటీని కూడా పరిగణలోకి తీసుకొని జేఏసీలో చేర్చారు. అదేవిధంగా మహాత్మగాంధీ జర్నలిస్ట్స్ సొసైటీని కూడా చేర్చారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ లు తమ సొసైటీ సభ్యుల జాబితా ను సమర్పించారు. ఈ సమావేశంలో ఐఅండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, వివిధ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సంక్షేమంపై సీఎం సానుకూల స్పందన



**హైదరాబాద్ / రంగారెడ్డి జిల్లా బ్యూరో , మే 13 (వార్త సంధ్య):** సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి మాజీ సైనికుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన విధివిధానాలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో మాజీ సైనిక కార్పొరేషన్లు ఎలా పనిచేస్తున్నాయో అధ్యయనం చేసి, వాటి నమూనాలు మరియు విధానాలను సేకరించాలని సూచించారు. త్వరలో దీనిపై ప్రత్యేక సమావేశం నిర్వహిద్దామని తెలిపారు. అలాగే, ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉన్న రాజ్య సైనిక బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఆ సమావేశాన్ని కూడా త్వరలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. గవర్నర్ చైర్మన్‌గా ఉండే స్టేట్ మేనేజింగ్ కమిటీ ఏర్పాటు సంబంధిత ఉత్తర్వులను త్వరగా జారీ చేయాలని బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు కోరగా, ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మాజీ సైనికులకు సంబంధించిన ఇతర సమస్యలపై పూర్తి స్థాయి ప్రతిపాదనలు సమర్పించాలని, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. మాజీ సైనికుల సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. మాజీ సైనికుల సమస్యలపై సమయం కేటాయించి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి బ్రిగేడియర్ ఎన్.ఆర్. బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరి పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఓరిజిన్ సెలూన్ ఘనంగా ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే**




**ఎల్బీనగర్, మే13 (వార్త సంధ్య):** వనస్థలిపురంలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ ప్రక్కన నిర్వాహకులు యోగీశ్వర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన ఓరిజిన్ యూనిసెక్స్ హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. నిర్వాహకులు యోగీశ్వర్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలకి ఎదురు చూడకుండా వ్యాపార రంగాన్ని ఎంచుకొని స్వయం కృషితో ఎదగాలని సూచించారు. ఆధునిక సౌకర్యాలు, అత్యాధునిక ఎయిర్ స్టైల్, స్కిన్ కేర్ బ్యూటీ సేవలతో ఈ ఓరిజిన్ సెలూన్ ని ప్రజలకి అందుబాటులోకి తేవడం అభినందనీయమని పేర్కొన్నారు. యువతకు ఫ్యాషన్, గ్రూమింగ్ రంగంలో నాణ్యమైన సేవలు అందించడం సంతోషించ దగ్గ విషయమని తెలిపారు. అనంతరం యోగీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..వనస్థలిపురం వంటి ఏరియాలో తమ యొక్క ఓరిజిన్ సెలూన్ ని నూతనంగా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు, పురుషులు, పిల్లలు అందరికీ ఒకే చోట నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అత్యుత్తమ నాణ్యత కలిగిన ప్రొడక్ట్స్ తో పాటు అనుభవజ్ఞులైన స్టైలిస్ట్ లు సేవలు అందిస్తారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకు సరికొత్త స్టైల్ లలో సేవలు అందించడానికి తాము సిద్ధంగా ఉందామని ఉన్నామని హామీ ఇచ్చారు. మొత్తానికి స్టైలిష్ లుక్ కోసం వెయిట్ చేస్తున్న వారికి ఓరిజిన్ సెలూన్ ఒక వన్ స్టార్ డెస్టినేషన్ గా మారనుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పరారీలో ఉన్నాడు

**గోడపై దర్శనమిచ్చిన పోస్టర్లు**

**బండి భగీరథ్ పరారీలో ఉన్నాడంటూ దర్శనమిచ్చిన పోస్టర్లు**

**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో అంటించిన గుర్తుతెలియని వ్యక్తులు**

**పోస్టర్లు తొలగించే పనిలో మున్సిపల్ సిబ్బంది**




కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పరారీలో ఉన్నాడంటూ ఈరోజు ఉదయం వెలసిన పోస్టర్లు హైదరాబాద్‌లో చర్చనీయాంశంగా మారాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ఉదయం ఈ తరహా పోస్టర్లు వెలిశాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు వ్యతిరేకంగా ఉన్న ఈ పోస్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు అంటించడం కలకలం రేపింది. శేరిలింగంపల్లిలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలైన గచ్చిబౌలి ఫ్లై ఓవర్, నలగండ్ల ఫ్లై ఓవర్‌తో పాటు మున్సిపల్ జోనల్ కార్యాలయ పరిసరాల్లో ఈ పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో బండి భగీరథ్ పరారీలో ఉన్నాడంటూ ఆ పోస్టర్లలో పెద్ద పెద్ద అక్షరాలతో రాశారు. పబ్లిక్ ప్రదేశాల్లో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ స్థాయిలో పోస్టర్లు ఉండటంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అయితే, ఈ పోస్టర్లను ఎవరు అంటించారు? దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు వీటిని తొలగించే ప్రక్రియను చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసుల విచారణకు బండి భగీరథ్ హాజరుకాలేదు. పోక్సో కేసు విచారణ కోసం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని ఆయనకు పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. భగీరథ్ తన మైనర్ కుమార్తెను వేధిస్తున్నాడంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్లో ఈ నెల 8న(శుక్రవారం రాత్రి) పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంలో తెలంగాణలో రాజకీయంగా వివాదాలు కొనసాగుతున్నాయి. బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ కొన్ని మహిళా సంఘాలు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేశారు. కొంతమంది మెట్రోలో పోస్టర్స్‌ను చూపుతూ అతన్ని రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.

# పోక్సో కేసులో మహిళా అధికారిణికి జైలు శిక్ష విధించిన ఒంగోలు పోక్సో కోర్టు

**మర్రిపూడి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పని చేస్తున్న మహిళ**

**బాలికకు పోర్న్ వీడియోలు చూపించి వేధింపులు**

**తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఆమెపై పోక్సో కేసు నమోదు**

**ఐదేళ్ల జైలు శిక్ష విధించిన పోక్సో కోర్టు**

మర్రిపూడి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేకాధికారిణిగా పనిచేస్తున్న ఒక మహిళ, అక్కడి విద్యార్థిని పట్ల అమానుషంగా ప్రవర్తించింది. బాలికను గదిలోకి తీసుకెళ్లి, ఏడుస్తున్నా వినకుండా కొట్టడమే కాకుండా, ఆమెకు పోర్న్ వీడియోలు చూపించి మానసిక వేధింపులకు గురిచేసింది. రక్షించాల్సిన స్థానంలో ఉన్న అధికారిణే ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధిత బాలిక తన తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో, వారు పోలీసులను ఆశ్రయించారు. మర్రిపూడి పోలీసులు కేసు నమోదు చేసి, పక్కా ఆధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ఒంగోలు పోక్సో కోర్టు న్యాయమూర్తి, నిందితురాలిపై నేరం రుజువు కావడంతో ఆమెకు ఐదేళ్ల కఠిన జైలు శిక్ష, రూ. 25,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. చదువుకోవాల్సిన వయసులో బాలికల పట్ల ఇలాంటి అకృత్యాలకు పాల్పడితే చట్టం ఎంత కఠినంగా ఉంటుందో ఈ తీర్పు నిరూపించింది. పోక్సో చట్టం నుంచి మహిళలు కూడా తప్పించుకోలేరనే విషయం ఈ తీర్పుతో నిరూపితమవుతోంది.

# యాపిల్‌ను అబ్బురపరిచిన విశాఖ కుర్రాడు



విశాఖపట్నానికి చెందిన యువ టెక్ నిపుణుడు మానస్ మల్ల ప్రపంచ వేదికపై తెలుగు కీర్తి పతాకను ఎగురవేశారు. టెక్నాలజీ దిగ్గజం యాపిల్ సంస్థను తన అసాధారణ ప్రతిభతో మెప్పించి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. యాపిల్ ఏటా నిర్వహించే ప్రతిష్ఠాత్మక ‘స్విఫ్ట్ స్టూడెంట్ ఛాలెంజ్-2026‘లో మానస్ విజేతగా నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా వేల మంది పోటీపడిన ఈ ఛాలెంజ్‌లో యాపిల్ ఎంపిక చేసిన టాప్-15 ‘ఎలైట్‘ జాబితాలో చోటు సంపాదించిన ఏకైక భారతీయుడిగా రికార్డు సృష్టించారు. ఈ విజయంతో ఆయన జూన్ 9న అమెరికాలో జరిగే యాపిల్ ప్రపంచస్థాయి డెవలపర్స్ సదస్సుకు (డబ్ల్యూడబ్ల్యూడీసీ) అధికారికంగా ఎంపికయ్యారు. ఈ సదస్సులో యాపిల్ సీఈవో టిమ్ కుక్‌తో ముఖాముఖి మాట్లాడే అరుదైన అవకాశం దక్కించుకున్నారు. మానస్ సాధించిన ఈ ఘనత వెనుక కేవలం సాంకేతిక నైపుణ్యమే కాదు, ఓ మానవీయ కోణం, బలమైన సంకల్పం ఉన్నాయి. ప్రస్తుతం విశాఖలోని గీతం డీమ్డ్ యూనివర్సిటీలో సీఎస్ఈ చదువుతున్న మానస్, విద్యార్థుల మానసిక ఒత్తిడికి పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ‘స్మైలీక్వెస్ట్‘ అనే వినూత్న యాప్‌ను రూపొందించారు. పోటీ పరీక్షల ఒత్తిడి తట్టుకోలేక తన స్నేహితుడు ఒకరు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన మానస్‌ను తీవ్రంగా కలచివేసింది. బట్టీ చదువుల వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించి, ఒత్తిడి లేని అభ్యాసనను అందించాలనే తపనతో ఈ యాప్‌ను అభివృద్ధి చేశారు. తాను చిన్నప్పుడు అమెరికాలో చూసిన విద్యా విధానం కూడా ఇందుకు ప్రేరణగా నిలిచింది. ‘స్మైలీక్వెస్ట్‘ అనేది ఒక ఆఫ్‌లైన్ పర్సనలైజ్డ్ లెర్నింగ్ యాప్. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్) టెక్నాలజీలతో పనిచేస్తుంది. విద్యార్థి చదువుతున్నప్పుడు వారి ముఖ కవళికలను గమనించి (ఫేషియల్ ట్రాకింగ్), పాఠం అర్థమవుతోందా లేదా అయోమయంలో ఉన్నారా అని ఏఐ ద్వారా గుర్తిస్తుంది. వారి మానసిక స్థితికి అనుగుణంగా, స్థానిక భాషలో సరదాగా, సులభంగా పాఠాలను బోధిస్తుంది. ఇంటర్నెట్ లేకపోయినా పనిచేయడం దీని ప్రత్యేకత. అంతేగాక వినికిడి, దృష్టి లోపాలున్న విద్యార్థులు కూడా సులభంగా ఉపయోగించుకునేలా దీన్ని రూపొందించారు. విశాఖ సాగర్ నగర్‌కు చెందిన మానస్ మల్ల, టెక్నాలజీని సమాజ హితం కోసం ఉపయోగించి నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన విజయం తెలుగు రాష్ట్రాలకే కాకుండా దేశానికే గర్వకారణంగా మారింది. టిమ్ కుక్‌తో భేటీలో తన ఆలోచనలతో మరింతగా రాణించి, దేశ కీర్తిని ఇనుమడింపజేయాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసు

**అనంతబాబు బెయిల్ రద్దు , సుబ్రమణ్యం హత్య కేసు**

**సాక్షులను బెదిరించిన ఎమ్మెల్సీ అనంతబాబు**

**సుప్రీం బెయిల్ రద్దు చేసిన కోర్టు**



డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు సుప్రీంకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రాజమహేంద్రవరం ప్రత్యేక న్యాయస్థానం రద్దు చేసింది. కేసు విచారణ పూర్తయ్యే వరకు ఆయన జైలులోనే ఉండనున్నారు. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ విచారణ ప్రారంభం కానుంది. తన డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు గతంలో సుప్రీంకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రాజమహేంద్రవరం ప్రత్యేక న్యాయస్థానం మంగళవారం రద్దు చేసింది. హత్య కేసులో బెయిల్‌పై బయట ఉన్న అనంతబాబు నలుగురు సాక్షులను ప్రలోభపెట్టి, తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పకపోతే చంపుతానని బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా వారికి ఒక్కొక్కరికీ రూ. లక్ష చొప్పున ఇవ్వడం సహా తెల్లకాగితాలపై సంతకాలు చేయించారు. తనకు అనుకూలంగా తీర్పు చెప్పకపోతే చంపుతానని వాట్సప్ కాల్ చేసి చంపుతానని బెదిరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కాకినాడ జిల్లా సర్పవరం పోలీసులు ఏప్రిల్ 24న అనంతబాబును అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. హత్య కేసులో బెయిల్‌పై ఉంటూ సాక్షులను బెదిరించడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. సాక్షులను బెదిరించినట్లు ఆధారాలతో నిరూపణ కావడంతో కోర్టు బెయిల్ రద్దు చేసింది. నిబంధనలను ఉల్లంఘించినందున బెయిల్ రద్దు చేయాలని పోలీసుల పిటిషన్ విచారించి బెయిల్ రద్దు చేసింది. పోలీసుల తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు వాదనలు వినిపించగా, బెదిరింపులకు సంబంధించి ఆధారాలతో నిరూపణ కావడంతో బెయిల్ రద్దు చేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. బెయిల్ రద్దుతో హత్య కేసు విచారణ పూర్తయ్యే వరకు అనంతబాబు జైలులోనే ఉండనున్నారు. ఈ నెల 20 నుంచి డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసు రెగ్యులర్ విచారణ ప్రారంభించనున్నట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది. ‘2022 మే 19న తన వద్ద పనిచేసే డ్రైవర్ సుబ్రమణ్యాన్ని కాకినాడలో చంపిన అనంతబాబు, తదనంతరం నేరాన్ని అంగీకరించారు. 218 రోజుల పాటు జైలు జీవితం గడిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో బెయిల్ రాగా, దాన్ని దుర్వినియోగం చేసి తిరిగి జైలు జీవితం గడపాల్సిన దుస్థితి తెచ్చుకున్నారు. డైవర్ హత్య కేసు విచారణ పూర్తయ్యే వరకూ రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉండిపోనున్నారు.‘

# హైదరాబాద్‌లో కొత్త 'షార్ట్ కట్' రోడ్లు!



రియల్ ఎస్టేట్ లో తర్వాతి హాట్ స్పాట్స్ ఇవే!భాగ్యనగరం హైదరాబాద్‌శరవేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక భారీ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఔటర్ రింగ్ రోడ్ , మూసీ కారిడార్‌ను కలుపుతూ 7 కొత్త లింక్ రోడ్లను నిర్మించనున్నారు. ఏయే ప్రాంతాలకు లబ్ధి చేకూరుతుంది ముఖ్యంగా బుద్వేల్, కొత్తవాల్‌గూడ, , గండిపేట వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు ఈ కొత్త రోడ్లు వరంగా మారనున్నాయి. ఈ ప్రాంతాల్లో ఇప్పటికే అనేక భారీ ఎవీణాూ లేఅవుట్లు , రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. కొత్త రోడ్ల వల్ల ఈ ప్రాంతాల నుండి సిటీ లోపలికి లేదా విమానాశ్రయానికి వెళ్లడం చాలా సులభం అవుతుంది. ప్రతిపాదిత 7 కొత్త రోడ్లు ఇవే.. ప్రభుత్వం సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం ఈ కింది రూట్లలో రోడ్లు రాబోతున్నాయి.. ఉస్మాన్ సాగర్ నుండి నార్సింగి: 5.4 కిలోమీటర్లు (30 మీటర్ల వెడల్పు) ఉస్మాన్ సాగర్ నుండి సర్వీస్ రోడ్: 2.3 కిలోమీటర్లు కిస్మత్‌పూర్ బ్రిడ్జ్ నుండి బుద్వేల్ లేఅవుట్: 1.1 కిలోమీటర్లు బుద్వేల్ లేఅవుట్ నుండి శివమ్ రోడ్: 3.5 కిలోమీటర్లు రాజేంద్రనగర్ పోలీస్ క్వార్టర్స్ నుండి ఎయిర్‌పోర్ట్ రోడ్ (శంషాబాద్): 5 కిలోమీటర్లు కిస్మత్‌పూర్ బ్రిడ్జ్ నుండి బుద్వేల్ లేఅవుట్ : 3 కిలోమీటర్లు ఇస్తానా విల్లాస్ నుండి గండిపేట రోడ్: 1.2 కిలోమీటర్లు రియల్ ఎస్టేట్‌పై ప్రభావం సాధారణంగా ఎక్కడైతే కనెక్టివిటీ పెరుగుతుందో, అక్కడ భూముల ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఈ 7 కొత్త రోడ్ల వల్ల గండిపేట, రాజేంద్రనగర్, శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎఎవతీుఝఎ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత పుంజుకోనుంది. కొత్తగా ఇల్లు లేదా ప్లాట్లు కొనాలనుకునే వారికి ఇవి హాట్ స్పాట్‌లుగా మారనున్నాయి.

ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్ నుండి నగరం లోపలికి రావాలంటే కొన్ని ప్రధాన జంక్షన్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ 7 లింక్ రోడ్లు "షార్ట్ కట్" మార్గాలుగా పనిచేస్తాయి. దీనివల్ల ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, ఇంధనం కూడా ఆదా అవుతుంది. 2047 నాటి ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్లను డిజైన్ చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా రాబోతున్న ఈ మౌలిక సదుపాయాలు హైదరాబాద్ భవిష్యత్తును మార్చబోతున్నాయి. ఈ ప్రాజెక్టు కేవలం ఏడు రహదారుల నిర్మాణం మాత్రమే కాదు, ఇది హైదరాబాద్ నగరం వెలుపలి వైపు ఏ విధంగా విస్తరించబోతోంది అనే దానికి ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్. సాధారణంగా మెట్రో నగరాల్లో రింగ్ రోడ్లు అభివృద్ధి చెందాక, నగరం లోపలి భాగాలకు, రింగ్ రోడ్డుకు మధ్య కనెక్టివిటీ లేక ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఈ గ్యాప్‌ను భర్తీ చేయడమే ఈ 7 లింక్ రోడ్ల ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ పునరుద్ధరణ ప్రాజెక్టులో భాగంగా ఈ రహదారులు రాబోతుండటం వల్ల, మూసీ పరివాహక ప్రాంతం అర్బన్ హబ్‌గా మారే అవకాశం ఉంది. 2047 నాటి ట్రాఫిక్ అంచనాలను దృష్టిలో ఉంచుకుని, 100 నుండి 120 అడుగుల వెడల్పుతో ఈ రోడ్లను రూపొందిస్తుండటం భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా ఉంది.

# హైదరాబాద్ ఎండలు ప్రాణాలు కాపాడుకోవడానికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



హైదరాబాద్‌ను భానుడు భయపెడుతున్నాడు. నగరంలో ఎండలు మండిపోతుండటంతో వాతావరణ శాఖ ఏప్రిల్ 16 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నగరం అంతటా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నీరు, విద్యుత్ వినియోగంపై తీవ్ర ఒత్తిడి పడనుండటంతో నగరవాసులు, బిల్డర్లు అప్రమత్తమవుతున్నారు. ఈ సవాల్‌తో కూడిన వారంలో నిత్యావసర వనరుల కొరత రాకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.ముఖ్యంగా ఉప్పల్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఎండ ప్రభావం అప్పుడే స్పష్టంగా కనిపిస్తోంది. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ల నుంచి జలమండలి పోర్టల్ ద్వారా వాటర్ ట్యాంకర్ల బుకింగ్స్ భారీగా పెరిగాయి. నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు అనవసర వినియోగంపై ఆంక్షలు విధిస్తున్నాయి. ప్రతి ఇంటికీ కనీస అవసరాలకు సరిపడా నీరు అందాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు.హైదరాబాద్ ఎండలు: నీటి పొదుపు ఇలా..సాయంత్రం వేళ నీటి కొరత రాకుండా ఉండాలంటే అద్దెదారులు, యజమానులు నీటిని నిల్వ చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అటు బిల్డర్లు కూడా మధ్యాహ్నం ఎండ నుంచి కార్మికులను రక్షించేందుకు పని వేళల్లో మార్పులు చేస్తున్నారు. చాలా చోట్ల మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు పనులను నిలిపివేస్తున్నారు. ఇలాంటి చిన్న చిన్న మార్పులు కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, పనులు సురక్షితంగా సాగేలా చేస్తాయి.యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?విద్యుత్ వినియోగం.. జాగ్రత్తలు ఇవే!ఎండల ధాటికి ఏసీల వాడకం పెరగడంతో విద్యుత్ డిమాండ్ అమాంతం పెరుగుతోంది. పవర్ గ్రిడ్‌పై భారం పడకుండా ఉండాలంటే ఏసీలను 24 డిగ్రీల వద్ద సెట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, లోడ్‌ను తట్టుకునేలా వైరింగ్ వ్యవస్థ ఉందో లేదో యజమానులు ఒకసారి చెక్ చేసుకోవాలి. సరైన మెయింటెనెన్స్ ఉంటేనే వేసవిలో తరచూ వచ్చే పవర్ కట్స్ సమస్య నుంచి తప్పించుకోవచ్చు.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తగినంత నీరు తాగుతూ ఇంట్లోనే ఉండటం సురక్షితం. ఎప్పటికప్పుడు వాతావరణ అప్‌డేట్స్ గమనిస్తూ, అధికారులు ఇచ్చే ఆరోగ్య సూచనలను పాటించాలి. ఈ ఆరెంజ్ అలర్ట్ సమయంలో నగరవాసుల సహకారం ఎంతో కీలకం. ముందస్తుగా సిద్ధమైతేనే ఉష్ణోగ్రతలు తగ్గే వరకు ఎండల నుంచి ఉపశమనం పొందవచ్చు.

# బెంగళూరులో రూ. 500తో రోజంతా గడపడం సాధ్యమేనా

## ఈ యువతి ఏం చేసిందో చూడండి!

భారతదేశంలో అత్యంత ఖరీదైన నగరాల్లో బెంగళూరు ఒకటి. ఇక్కడ అడుగు పెడితే చాలు.. క్యాబ్ చార్జీల దగ్గర నుంచి హోటల్ బిల్లుల వరకు అన్నీ చుక్కలు చూపిస్తుంటాయి. సామాన్యుడు ఇక్కడ సర్వైవ్ అవ్వడం అంత ఈజీ కాదనేది అందరి మాట. అయితే, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రియాంక మొండల్ అనే యువతి ఈ అంచనాలను తిరగరాసింది. కేవలం 500 రూపాయల బడ్జెట్‌తో గార్డెన్ సిటీలో ఒక రోజంతా గడపగలమా? అనే ఆసక్తికరమైన ప్రయోగాన్ని చేసి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.తక్కువతో మొదలై.. మెట్రోతో సాగి..ప్రియాంక తన రోజును చాలా సింపుల్‌గా ప్రారంభించింది. ఉదయం టిఫిన్ కోసం తక్కువ ధరలో దొరికే ఇడ్లీలను ఎంచుకుంది. ఇక రవాణా విషయానికి వస్తే, బెంగళూరులో ఊబర్, ఓలా వంటి క్యాబ్‌లు బుక్ చేస్తే వందల రూపాయలు ఖర్చవుతాయని అందరికీ తెలిసిందే. అందుకే ఆమె తెలివిగా మెట్రో రైలును ఆశ్రయించింది. దీనివల్ల ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గాయి. మధ్యలో ఒక చిన్న టీ బ్రేక్ తీసుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగించింది. బెంగళూరులో రూ. 5 వేలకే రూమ్..ఈ ఏరియాలోకి రమ్మని పిలుస్తున్న ఇంటి ఓనర్లు..లంచ్ టైమ్ షాక్!అయితే, మధ్యాహ్నం భోజనం సమయానికి ప్రియాంకకు అసలైన సవాలు ఎదురైంది. బెంగళూరు లోని ఒక హోటల్‌లో మెనూ చూడగానే రేట్లు చూసి ఆమె ఒక్కసారిగా షాక్‌కు గురైంది. సామాన్యమైన భోజనం కూడా చాలా కాస్ట్లీగా అనిపించింది. అయినప్పటికీ, వెనక్కి తగ్గకుండా తన బడ్జెట్ పరిమితిని దృష్టిలో పెట్టుకుని, కేవలం 120 రూపాయలలోనే తన లంచ్ పూర్తి చేసింది. పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె నిరూపించింది.మిగిలిన డబ్బుతో సేఫ్..సాయంత్రం వేళ ఆకలి వేసినప్పుడు భారీ రెస్టారెంట్లకు వెళ్లకుండా, ఒక వడపావ్ , టీతో సరిపెట్టుకుంది. అప్పటికే తన బడ్జెట్ దాదాపు అయిపోవచ్చని గ్రహించిన ప్రియాంక, వెంటనే ఇంటికి తిరుగు ప్రయాణమైంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటం టే, 500 రూపాయల బడ్జెట్ పెట్టుకుంటే, రోజు చివరలో ఆమె చేతిలో ఇంకా 200 రూపాయలు మిగిలాయి. అంటే కేవలం 300 రూపాయలతోనే ఆమె తన రోజును విజయవంతంగా ముగించింది .సోషల్ మీడియా స్పందన ప్రియా ంక షేర్ చేసిన ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "ఇందిరా క్యాంటీన్లకు వెళ్తే కేవలం 30 రూపాయలకే భోజనం దొరుకుతుంది, ఇంకా తక్కువలో పూర్తి చేయొచ్చు" అని కొందరు సలహాలు ఇస్తుంటే, "మేము కూడా ఇలాంటి బడ్జెట్ ప్లానింగ్ పాటిస్తాం" అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసా యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసామొత్తానికి, ఎంత ఖరీదైన నగరమైనా సరే, అనవసర ఖర్చులకు పోకుండా ప్లాన్ చేసుకుంటే తక్కువతో బతకడం



సాధ్యమేనని ప్రియాంక స్టోరీ నిరూపిస్తోంది. బెంగళూరు లాంటి నగరాల్లో జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ఖర్చులు ఆకాశాన్ని తాకుతున్న మాట నిజమే. అయితే, విలాసాల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ.. క్యాబ్‌లకు బదులు మెట్రో, స్టార్ హోటళ్లకు బదులు స్థానిక టిఫిన్ సెంటర్లను ఎంచుకుంటే ఖచ్చితంగా డబ్బు ఆదా చేయవచ్చు. ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా "ఖర్చు అనేది మనం ఉండే నగరం మీద మాత్రమే కాదు, మనం చేసే ఖర్చు చేసే పద్ధతి మీద కూడా ఆధారపడి ఉంటుంది" అని అభిప్రాయపడుతున్నారు

# హైదరాబాద్‌లో డ్రైవర్ లేని పాడ్ టాక్సీలు! ఆ ఏరియా వాళ్లకు పండగే!



## హైదరాబాద్ అంటేనే ఐటీ హబ్

హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాల్లో ఉదయం, సాయంత్రం ఆఫీసు వేళల్లో ట్రాఫిక్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మెట్రో స్టేషన్ వరకు బానే చేరుకుంటున్నాం కానీ, అక్కడ దిగాక ఆఫీసుకి వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ' సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఒక అద్భుతమైన ప్లాన్ తో ముందుకు వచ్చింది. అదే 'పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్' లేదా మనం వాడుక భాషలో చెప్పుకునే 'పాడ్ టాక్సీలు'.ఏమిటీ పాడ్ టాక్సీ ప్రాజెక్ట్‌పాడ్ టాక్సీలు అంటే డ్రైవర్ అవసరం లేని చిన్నపాటి ఎలక్ట్రిక్ వాహనాలు. ఇవి ప్రత్యేకంగా నిర్మించిన ట్రాక్‌లపై (ఎలివేటెడ్ కారిడార్స్) నడుస్తాయి. ఇవి చూడటానికి చిన్న కార్లలా ఉండి, ఒకేసారి నలుగురు నుంచి ఆరుగురు ప్రయాణించడానికి వీలుగా ఉంటాయి. మీరు మెట్రో స్టేషన్ దిగిన వెంటనే ఈ పాడ్ టాక్సీ ఎక్కి నేరుగా మీ ఆఫీసు వద్దకో లేదా నిర్దేశించిన పాయింట్ వద్దకో చేరుకోవచ్చు. రియల్ ఎస్టేట్‌లో మారిన లెక్కలు! బెంగళూరు, హైదరాబాద్‌లో ట్రెండ్ ఎలా ఉందంటే..ఏ ఏ ప్రాంతాలను కలుపుతుందిప్రస్తుత ప్లాన్ ప్రకారం, హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలను ఈ నెట్‌వర్క్ అనుసంధానిస్తుంది. ముఖ్యంగా..హైటెక్ సిటీ , రాయదుర్గం మెట్రో స్టేషన్లు. నాలెడ్జ్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్. తెలంగాణ రాష్ట్ర సచివాలయం పరిసరాలు. రాయదుర్గం నుంచి కూకట్‌పల్లి కారిడార్.ఈ ప్రాంతాలన్నీ ఐటీ కంపెనీలు, పెద్ద పెద్ద వ్యాపార సముదాయాలతో నిండి ఉంటాయి. ఇక్కడ ఫుట్‌ఫాల్ (జనాల తాకిడి) చాలా ఎక్కువ. కాబట్టి, ఈ ప్రాంతాల్లో పాడ్ టాక్సీలు అందుబాటులోకి వస్తే సామాన్యులకు, ఉద్యోగులకు ప్రయాణం చాలా సులువు అవుతుంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు! అలాంటి ఇళ్లకే ఫుల్ డిమాండ్!ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితి ఏమిటిఈ భారీ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ముగ్గురు కన్సల్టెంట్స్ (గాజూా ాూంశీఎఖ్ఞవం, బిడ్లు దాఖలు చేశారు. వీరు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ప్రాజెక్ట్ ఎంత వరకు లాభదాయకం? ఎక్కడెక్కడ ట్రాకులు నిర్మించాలి? సాంకేతికత ఎలా ఉండాలి? అనే అంశాలపై నివేదిక ఇస్తారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అంటే ప్రభుత్వం , ప్రైవేట్ సంస్థలు కలిసి దీనిని నిర్మించి, నిర్వహిస్తాయి.ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలుసాధారణ బస్సులు లేదా ఆటోల కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, ఈ పాడ్ టాక్సీలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఇది ఎలక్ట్రిక్ వాహనం కావడం వల్ల కాలుష్యం ఉండదు. పైగా, గాలిలో ప్రత్యేక ట్రాక్‌లపై వెళ్తాయి కాబట్టి కింద రోడ్డుపై ఉండే ట్రాఫిక్ జామ్‌లతో అస్సలు సంబంధం ఉండదు. ముంబై వంటి నగరాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టుల గురించి చర్చ జరుగుతోంది, కానీ హైదరాబాద్ నగరం ఈ విషయంలో ఒక అడుగు ముందే ఉంది. త్వరలోనే ఈ కల సాకారమైతే, భాగ్యనగరం ప్రపంచ స్థాయి నగరాల జాబితాలో మరో మెట్టు ఎక్కుతుంది.

# భారత్‌లోకి భారీగా పెట్టుబడులు

## ' డిక్లరేషన్'కు 88 దేశాల సంతకాలు అశ్వినీ వైష్ణవ్

## ఢిల్లీ వేదికగా జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో

## ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం



కృత్రిమ మేధ భవిష్యత్తుపై అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. భారత్ నేతృత్వంలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో రూపొందించిన 'ఢిల్లీ డిక్లరేషన్' కు ప్రపంచ అగ్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యాతో సహా మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తమ మద్దతును తెలిపినట్లు కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏఐ లక్ష్యాల సహకారంలో ఇదొక మైలురాయిగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ప్రధాని మోదీ ప్రతిపాదించిన "హ్యూమన్-సెంట్రిక్ ఏఐ" విజన్‌ను ప్రపంచ దేశాలు స్వీకరించాయని కేంద్ర మంత్రి వివరించారు. ఏఐ సాంకేతికత ప్రయోజనాలు కేవలం కొద్ది దేశాలకు లేదా సంస్థలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అందేలా చేయాలని అన్ని దేశాలు అంగీకరించాయని ఆయన తెలిపారు. భారతీయ సంస్కృతిలో మూల సూత్రమైన 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే మంత్రాన్ని ఏఐ టెక్నాలజీ అమలులో అంతర్జాతీయ సూత్రంగా ఈ సదస్సు గుర్తించినట్లు చెప్పారు. అమెరికా, చైనా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్, జర్మనీ, సింగపూర్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్, వంటి దేశాలు ఈ డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, భూటాన్ కూడా ఇందులో భాగస్వాములయ్యాయి."ఢిల్లీలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' అంతర్జాతీయ సహకారంలో ఒక మైలురాయిని అధిగమించింది. 'ఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' ఏకగ్రీవ ఆమోదంతో ముగిసింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని వినియోగించుకోవడంలో అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఈ డిక్లరేషన్‌ను ఆమోదించాయి."- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ప్రపంచ దేశాలన్నీ ఏకగ్రీవంగా భారత్ పక్షాన నిలవడం గర్వకారణంగా ఉందని మంత్రి తెలిపారు. ఏఐ వనరులను కేవలం కొన్ని ధనిక దేశాలు లేదా కొన్ని కార్పొరేట్ సంస్థలకే పరిమితం చేయకుండా, వాటిని ప్రజాస్వామ్యబద్ధం చేయాలని తాము కోరినట్లు చెప్పారు. ఈ సాంకేతికత ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి, ప్రపంచంలోని ప్రతి మూలకు చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దార్శనికతను ప్రపంచం ఇప్పుడు అధికారికంగా ఆమోదించిందన్నారు.గ్లోబల్ సౌత్ నుంచి తొలి అడుగుఏఐ సాంకేతికతపై సాధారణంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లోనే చర్చలు జరుగుతుంటాయి. అయితే, గ్లోబల్ సౌత్ నుంచి ఇటువంటి భారీ ఏఐ సదస్సును నిర్వహించిన ఘనత భారత్‌కు దక్కింది. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను, అక్కడ ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఏఐ పాలన, భద్రత వంటి అంశాలపై ఢిల్లీ వేదికగా విస్తృతమైన చర్చలు జరిగాయి. ఈ సదస్సు కేవలం ఆయా దేశాల ప్రభుత్వాలే కాకుండా, ప్రపంచ ప్రసిద్ధ టెక్నాలజీ కంపెనీల నిపుణులు, ఇన్నోవేటర్లు, సివిల్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుంచి స్టార్టప్ వ్యవస్థాపకులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించి, భారతీయ మేధాశక్తిని ప్రపంచానికి పరిచయం చేశారు.ఏఐ సదస్సులో ప్రధానంగా చర్చించిన అంశాలు ఇవే!ఏఐ వల్ల తలెత్తే ముప్పులను ఎలా అరికట్టాలి? డీప్ ఫేక్స్ వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సభ్య దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఏఐని సామాన్యుడికి ఉపయోగపడేలా ఎలా మార్చాలి అనే అంశంపై దృష్టి సారించారు.ఏఐ రాకతో ఉపాధి కోల్పోయే ప్రమాదం లేకుండా, ప్రజలకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఎలా అందించాలి అనే దానిపై రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు.ఏఐ అల్గారిథమ్స్ పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి వివక్షకు తావు ఇవ్వకూడదని డిక్లరేషన్‌లో స్పష్టం .

# ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్‌న్యూస్

## ఇక డబ్బులు విత్ డ్రా త్వరలోనే కొత్త యాప్

## ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం

## యుపీఐ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు

## క్లెయిమ్ దరఖాస్తుల బెడద ఇక ఉండదు

## కొత్త మొబైల్ యాప్ ట్రయల్స్ షురూ

## ఏప్రిల్ నుంచి అందుబాటులోకి




దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) శుభవార్త చెప్పింది. అత్యవసర సమయాల్లో పీఎఫ్ డబ్బులు తీసుకోవడానికి రోజుల తరబడి ఎదురుచూసే పని లేకుండా, ఇకపై క్షణాల్లోనే డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తేనుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్తగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా, 'యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్' సాయంతో పీఎఫ్ సభ్యులు తమ డబ్బును నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు.సరికొత్త యాప్, అద్భుతమైన ఫీచర్లుప్రస్తుతం పీఎఫ్ సేవలు ఉమాంగ్ యాప్ లేదా యూఏఎన్ పోర్టల్ ద్వారా అందుతున్నాయి. కానీ రాబోయే కొత్త యాప్ పూర్తిగా దీనికోసమే ప్రత్యేకంగా ఉంటుంది. ఈ యాప్‌లో సభ్యులు తమ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉందో చూసుకోవచ్చు. అందులో ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవడానికి అర్హత ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన యూపీఐ పిన్ ఉపయోగించి, సురక్షితంగా ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పాస్‌బుక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, ఇతర సేవలు కూడా ఇందులో మరింత సులభంగా ఉంటాయి. పాత పద్ధతిలో క్లెయిమ్ ఫారం నింపి, అప్లై చేసే తిప్పలు తప్పుతాయి.ట్రయల్స్ మొదలయ్యాయిఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో పరీక్షించడానికి ఈపీఎఫ్ఓ ఇప్పటికే రంగంలోకి దిగింది. సుమారు 100 డమ్మీ ఖాతాలతో ప్రస్తుతం ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే సరిచేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్‌లో ఈ యాప్‌ను ఘనంగా ప్రారంభించేందుకు కేంద్ర కార్మిక శాఖ సన్నాహాలు చేస్తోంది.ఎంత డబ్బు తీసుకోవచ్చు అయితే పీఎఫ్ ఖాతాలోని మొత్తం డబ్బును యూపీఐ ద్వారా తీసుకునే వీలుండదు. ఖాతాలోని కొంత మొత్తాన్ని ఫ్రీజ్ చేస్తారు. అంటే అది భవిష్యత్తు అవసరాల కోసం ఉంటుంది. మిగిలిన పెద్ద మొత్తాన్ని మాత్రం సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా యూపీఐ ద్వారా వాడుకోవచ్చు. అనారోగ్యం, చదువు, పెళ్లిళ్లు, ఇళ్లు కట్టుకోవడం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.ప్రస్తుత సమస్యలుఇప్పుడున్న విధానంలో పీఎఫ్ డబ్బులు రావాలంటే క్లెయిమ్ అప్లై చేయాలి. అది ప్రాసెస్ అయ్యి డబ్బులు రావడానికి సమయం పడుతుంది. ఏటా సుమారు 5 కోట్ల క్లెయిమ్స్ వస్తున్నాయి. వీటిని పరిష్కరించడం ఈపీఎఫ్ఓకు పెద్ద భారం. ఈ టైమ్ టేకింగ్ ప్రాసెస్‌ను తగ్గించడానికే కొత్త యాప్‌ను తెస్తున్నారు. దీనివల్ల సభ్యులకు సమయం ఆదా అవుతుంది, అధికారులకు పని భారం తగ్గుతుంది.ఆటో సెటిల్మెంట్ మోడ్ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటో సెటిల్మెంట్ మోడ్ ద్వారా సేవలను వేగవంతం చేసింది. దీని ద్వారా మాన్యువల్ ప్రమేయం లేకుండానే కంప్యూటర్ ద్వారా 3 రోజుల్లో క్లెయిమ్స్ పరిష్కారం అవుతున్నాయి. గతంలో దీని పరిమితి రూ.1 లక్షగా ఉండేది. ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన ఈ విధానం ఇప్పుడు ఎంతో మందికి ఆసరాగా నిలుస్తోంది.బ్యాంకులతో పోటీగా ఈపీఎఫ్ఓకు బ్యాంకింగ్ లైసెన్స్ లేదు కాబట్టి నేరుగా ఏటీఎంలా డబ్బులు ఇవ్వలేదు. కానీ ప్రభుత్వం మాత్రం ఈపీఎఫ్ఓ సేవలను బ్యాంకుల స్థాయికి తీసుకురావాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఈ యూపీఐ ఆధారిత విత్‌డ్రాయల్ సౌకర్యాన్ని తీసుకొస్తోంది. దేశంలోని దాదాపు 8 కోట్ల మంది పీఎఫ్ సభ్యులకు ఇది నిజంగానే ఒక శుభవార్త అని చెప్పవచ్చని సంబంధిత వర్గాలు.

# జాతరలో డిష్యుం... డిష్యుం

జాతరలో రెచ్చిపోయి ఫైట్ చేస్తున్నారట రవితేజ. ఎందుకంటే 'ఇరుముడి' సినిమా కోసం అన్నమాట. ఆయన హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'ఇరుముడి'. ఈ చిత్రంలో రవితేజ కుమార్తెగా బేబీ నక్షత్ర, భార్య పాత్రలో ప్రియా భవానీశంకర్ నటిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. రవితేజ పాల్గొనగా ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారట. ఈ ఫైట్ జాతర బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందట. తండ్రీకూతుళ్ల ఎమోషన్ నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందని తెలిసింది.



# రీ షూట్ వార్తలపై టీమ్ క్లారిటీ..



ది ప్యారడైజ్ మూవీని ఎలాంటి రీ షూట్ చేయడం లేదని స్పష్టం చేశారు. కొద్ది రోజులుగా మా సినిమాకు సంబంధించి నిరాధారమైన, బాధ్యతారహితమైన ఊహాగానాలు వినిపిస్తున్నాయని అన్నారు. అంతా మేము అనుకున్న విధంగానే ముందుకు సాగుతోందని తెలిపారు. ఇప్పటికే 100 రోజులకు పైగా షూటింగ్ విజయవంతంగా పూర్తయిందని వెల్లడించారు. మిగిలిన షెడ్యూల్ కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రణాళిక ప్రకారం జరుగుతోందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. దయచేసి సోషల్ మీడియాలో వచ్చే రీ షూట్ లాంటి వార్తలు ఎవరు నమ్మవద్దని మూవీ టీమ్ కోరింది. మా అధికారిక మాధ్యమాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని.. ఏదైనా ఉంటే మేమే నేరుగా వెల్లడిస్తామని పేర్కొన్నారు. అవాస్తవ కథనాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా.. ఈ చిత్రంలో విలన్ శికంజ మాలిక్ పాత్రలో మోహన్ బాబు నటిస్తున్నాడు. ఈ ఏడాది ఆగస్ట్ 21న థియేటర్లలో సందడి చేయనుంది.


# నలుగురు పిల్లల అమ్మాయితో పెళ్లి.. ఆసక్తిగా టీజర్

సూర్య వశిష్ఠ, దీప్షిక హీరో, హీరోయిన్లుగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ రమణి కల్యాణం. ఈ ఎమోషనల్ డ్రామాకు  విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని క్రైట్స్ క్రియేటివ్స్ బ్యానర్‌పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి. శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల నిర్మిస్తున్నారు. కోర్ట్ మూవీ ఫేం  రామ్ జగదీష్  డైలాగ్స్, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. సీనియర్ నటి జయసుధ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ..'అందరికీ నమస్కారం. ఈ సినిమా నిర్మించిన నిర్మాతలకు అభినందనలు. ఈ సినిమాలో హీరో, హీరోయిన్‌లు అద్భుతంగా నటించారు. విజయ్ చాలా ప్యాషన్‌తో ఈ సినిమా తీశాడు. ఇది ఒక బ్యూటిఫుల్ ఫిల్మ్. ఈ మధ్యకాలంలో చిన్న సినిమాల్లో కూడా చాలా మంచి చిత్రాలు వస్తున్నాయి. 'రమణి కళ్యాణం' కూడా అలాంటి సినిమానే.  మ్యూజిక్ కూడా చాలా అద్భుతంగా వచ్చింది. ఇది ఒక మంచి ఫీల్‌గుడ్ మూవీ. మే 22న ఈ సినిమా విడుదల అవుతోంది. అందరూ థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా' అని అన్నారు. డైరెక్టర్ విజయ్ ఆదిరెడ్డి మాట్లాడుతూ.. 'అందరికీ నమస్కారం. ఇది మంచి టీమ్ సపోర్ట్‌తో చేసిన సినిమా. ఈ కథను నమ్మి పనిచేసిన అందరికీ థ్యాంక్స్. హీరో, హీరోయిన్‌లు చాలా ప్యాషన్‌తో సహజంగా పాత్రల్లో ఒదిగిపోయారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. రామ్ జగదీశ్ నా ఫ్రెండ్. ఈ సినిమాలో ఆయన చాలా చక్కని మాటలు రాశారు. నా రైటింగ్ టీమ్ అందరికీ థ్యాంక్యూ. సినిమాలు థియేటర్స్‌లోనే చూడాలి. ఆ అనుభూతి వేరు. అందరూ సినిమాలను థియేటర్స్‌లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను. మాకు ఎంతో సపోర్ట్ చేసిన జయసుధ గారికి ప్రత్యేక ధన్యవాదాలు' తెలిపారు. ఈ చిత్రంలో శ్రీనివాస్ రెడ్డి, శ్యామల, చైతు జొన్నల గడ్డ కీలక పాత్రల్లో నటించారు.



## ముగిసిన సమ్మర్ హాలీడేస్..

## 'వారణాసి' కొత్త షెడ్యూల్ ప్రారంభం




ప్రపంచ సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' ఇప్పుడు మరో కీలక దశలోకి అడుగుపెట్టింది. స్టార్ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కొత్త షెడ్యూల్ నేటి నుంచి ప్రారంభమవుతోంది. కొద్దిరోజుల విరామం తర్వాత మళ్లీ షూటింగ్ మొదలవుతుండటంతో అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా రూపొందించిన భారీ సెట్లలో ఈ తాజా షెడ్యూల్ చిత్రీకరణ జరగనుంది. ఇందులో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా సహా ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. ఈ షెడ్యూల్ పూర్తయ్యాక సినిమా యూనిట్ విదేశీ లొకేషన్లకు వెళ్లనున్నట్లు సమాచారం. ముఖ్యంగా కెన్యా, యూరప్‌తో పాటు మరికొన్ని అరుదైన ప్రదేశాల్లో చిత్రీకరణ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను కేవలం ఇండియన్ మూవీగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని రాజమౌళి ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల మెక్సికోలో జరిగిన ఓ ఇంటర్నేషనల్ ఈవెంట్‌లో 'వారణాసి'ని పరిచయం చేసిన చిత్రబృందం.. త్వరలో ఫ్రాన్స్‌లో కూడా భారీ ప్రమోషన్స్ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్స్ పరంగా హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండబోతుందనే టాక్ ఇప్పటికే ఇండస్ట్రీలో వినిపిస్తోంది. 'వారణాసి' కథ కూడా అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు సమాచారం. రామాయణంలోని కొన్ని కీలక ఘట్టాలను ఆధారంగా తీసుకుని.. ప్రపంచాన్ని చుట్టే ఓ సాహసికుడి ప్రయాణంలా ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. టైమ్ ట్రావెల్ ఎలిమెంట్స్‌తో సాగే ఈ కథ వారణాసి నుంచి మొదలై కెన్యా, అంటార్కిటికా వరకు విస్తరించనుందట. ముఖ్యంగా రామాయణ యుద్ధం నేపథ్యంతో రూపొందిస్తున్న 25 నిమిషాల భారీ యాక్షన్ ఎపిసోడ్ ఈ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యుద్ధ సన్నివేశం కోసం దాదాపు 60 రోజుల పాటు షూటింగ్ నిర్వహించినట్లు సమాచారం. ఈ చిత్రంలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తుండగా.. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. 'వారణాసి' 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక నేటి నుంచి ప్రారంభమవుతున్న కొత్త షెడ్యూల్‌తో ఈ గ్లోబల్ ప్రాజెక్ట్ మరింత వేగంగా ముందుకు సాగనుంది.



# కొత్త ప్రపంచంలోకి...

'శంబాల' వంటి హిట్ మూవీ తర్వాత ఆది సాయికుమార్, యుగంధర్ ముని, షైనింగ్ పిక్చర్స్ నిర్మాతలు మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు కాంబినేషన్‌లో మరో సినిమా ఖరారైంది. ఆది సాయికుమార్ హీరోగా యుగంధర్ ముని సమర్పణలో మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు నిర్మించనున్న ఈ చిత్రానికి బృందా రవీందర్ దర్శకత్వం వహించనున్నారు. ఈ చిత్రం కాన్సెప్ట్ పోస్టర్‌ని రిలీజ్  చేశారు. ఆది మంచి మాస్ రోల్ చేయనున్నట్లు ఈ పోస్టర్ స్పష్టం చేస్తోంది. "ఎమోషన్స్‌తో పాటు హారర్ ఎలిమెంట్స్‌ను సరికొత్తగా చూపించనున్న చిత్రం ఇది. భయం, ఉత్కంఠ, అపరిమితమైన వినోదంతో ప్రేక్షకులను ఒక కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేలా మా సినిమా ఉంటుంది. సంగీతానికి ప్రాధాన్యం ఉన్న కథ ఇది " అని దర్శక--నిర్మాతలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీచరణ్ పాకాల.


The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.